




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 11 | బుధవారం 29 - 1 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 11 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 29 WEDNESDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00


## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇచ్చేలా చూడండి

- కొత్త రహదారుల కేటాయింపు, రహదారుల విస్తరణకు అనుమతులు వచ్చేలా చేయాలి
- రాష్ట్ర పరిస్థితిని వివరించి రాష్ట్రాభివృద్ధికి నిధులు, ప్రాజెక్టులు తీసుకురావాలి
- టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి,:** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇచ్చేలా, రాష్ట్రంలోని ప్రాజెక్టులకు అవసరమైనన్ని నిధులు కేటాయించేలా చూడాలని టీడీపీ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మంగళవారం ఉండవల్లి నివాసంలో చంద్రబాబు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్రానికి వివరించి రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టులు తీసుకురావాలని ఎంపీలకు సీఎం చంద్రబాబు సూచించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం రూ.11,440 కోట్లు, నక్కపల్లిలో బల్క్ డ్రగ్స్ ప్రాజెక్టు కోసం రూ.14,000 కోట్లు, అమరావతి నిర్మాణానికి రూ.15,000 కోట్లు, కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ కారిడార్లకు రూ.4,936 కోట్లు కేటాయించేందుకు కేంద్రం ముందుకొచ్చిందని తెలిపారు. విభజన చట్టంలోని పెండింగ్ అంశాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూడాలని ఎంపీలకు సూచించారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేని సముద్ర తీరం మన రాష్ట్రానికే ఉందని, పోర్టుల నిర్మాణం ద్వారా దాన్ని సద్వినియోగం చేసుకుంటే పెద్దఎత్తున ఉపాధి లభించటంతోపాటు సంపద సృష్టి జరుగుతుందని సీఎం అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కొత్త రహదారులు రాష్ట్రానికి కేటాయించేలా, రహదారుల విస్తరణకు అనుమతులు వచ్చేలా ఎంపీలు పనిచేయాలని, విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చేలా చూడాలని ఎంపీలకు సూచించారు.

**నూతన పాలసీలపై అవగాహన పెంచుకోవాలి:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలపై, నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం, విదేశాల్లో అమలవుతున్న ప్రాజెక్టులు, పాలసీలపై ఎంపీలు అవగాహన పెంచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగపడతాయో అధ్యయనం చేసి రాష్ట్రంలోని సంబంధిత మంత్రులకు ఎంపీలు తెలియజేయాలన్నారు. గోదావరి %-% బనకచర్ల ప్రాజెక్టు గేమ్ ఛేంజర్‌లా పనిచేస్తుందని, అది పూర్తయితే రాష్ట్ర రైతాంగానికి పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. సముద్రంలో వృధాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రంలో కరవు నివారణ చేయవచ్చన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12 వేల కోట్లు ఇచ్చిందని.. ప్రాజెక్టు శరవేగంగా పూర్తిచేసి దాని ఫలాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

**నూతన ప్రాజెక్టుల సాధనకు కృషి చేయండి:** రైల్వే ప్రాజెక్టులపై ఎంపీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుతోపాటు నూతన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సీఎం సూచించారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్, రేణిగుంట-గూడూరు, కోటిపల్లి-నర్సాపూర్, కడప-బెంగళూరు తదితర ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసేలా బడ్జెట్‌లో అవసరమైనన్ని నిధులు కేటాయించేలా చూడాలని ఎంపీలకు చంద్రబాబు తెలిపారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో సమన్వయం చేసుకొని విజన్ డాక్యుమెంట్లు సిద్ధం చేయాలన్నారు. ఎమ్మెల్యేలతో, నియోజకవర్గ నేతలతో సమన్వయం చేసుకోవాలని, కలిసికట్టుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉపాధిహామీ వంటి పథకాలకు అనుమతులు ఇచ్చే సమయంలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించి కేటాయించాలని ఎంపీలకు చంద్రబాబు సూచించారు. సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేటప్పుడు జీఎస్టీ లేకుండా చూడాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రస్తావించగా సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లు 2024 జాయింట్ పార్లమెంట్ కమిటీకి వెళ్లడానికి టీడీపీ ఎంపీల కృషే కారణమని, బిల్లుకు 14 సవరణలు ఆమోదించగా ఇందులో 4 టీడీపీ ప్రతిపాదించినవే అని టీడీపీ పార్లమెంటరీ నేత కృష్ణదేవరాయలు చెప్పారు. పార్లమెంట్ సమావేశాలకు ఎంపీల హాజరు దేశ వ్యాప్తంగా ఉన్న సగటు కంటే ఏపీ టీడీపీ ఎంపీల హాజరు అధికంగా ఉందని, అదే విధంగా సభ్యులు ప్రశ్నలు అడగటంలో జాతీయ సగటు 9 శాతం ఉంటే.. ఏపీది 20 శాతం ఉందని, అందులో టీడీపీ సభ్యులది 23 శాతం అధికంగా ఉందని సీఎం అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల్లో, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పార్లమెంటులో లేవెనెత్తి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలతో పాటు మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో రో జురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతు న్నా యని డీజీపీ ద్వారకా తిరుమ లరావు చెప్పా రు. వీటిని అరికట్టడానికి జిల్లాకు ఒక సైబ ర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని యోచి స్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆయన శ్రీకాకుళంలో ఆయన మీడియా తో మా ట్లాడుతూ.. సైబర్ క్రైమ్ ను నియంత్రిం చేందుకు కఠిన చర్యలు చేప డుతు న్నా మనిచె ప్పారు. ఇందు లోభాగంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ పెట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించి తద్వారా నేరస్థుల బారిన పడకుండా జాగ్రత్తపడేలా చూస్తున్నామని వివరిం చారు. ఇటీవల చిన్నపిల్లలపై, వృద్ధులపై లైంగిక దాడులు పెరుగుతున్నాయని, ఇది సభ్య సమాజం సిగ్గుపడాల్సిన విషయమని డీజీపీ అన్నారు.

**గంజాయి నివారణకు ఈగల్..**

రాష్ట్రంలో గంజాయి ఎక్కడ పట్టుబడినా మూలాలు మాత్రం ఉత్తరాంధ్రలోనే ఉం టున్నాయని డీజీపీ చెప్పారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ స ంస్థను ఏర్పాటుచేసి ఎక్కడి కక్కడ ని యంత్రిస్తున్నట్లు వివరించారు. మాద కద్రవ్యాల నిర్మూలనపై పోలీసులు పాఠ శాలలు, కళాశాలల్లో అవగాహన కార్య క్రమాలు చేపడుతున్నారని తెలిపా రు. ప్రభుత్వం కూడా గంజాయి నిర్మూలన కోసం క్యాబినెట్ మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసిందని డీజీపీ గుర్తుచేశారు.

**నేరాల కట్టడికి సీసీ కెమెరాలు..**

టెక్నాలజీ సాయంతో నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ తెలిపారు. ఎక్కడ ఎలాంటి నేరం జరిగినా ఏదో ఒక కెమెరాలో రికార్డయ్యేలా సీసీ కెమె రాలను అమర్చుతున్నామని చెప్పారు. మార్చి 1 నాటికి మొత్తం లక్ష సీసీ కెమె రాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణ యించుకుని ఆ దిశగా పనిచే స్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం దాతలు, ప్రజల సహకారం తీసుకు ంటున్నట్లు చెప్పారు.

## ఏబీ వెంకటేశ్వరరావుకు చంద్రబాబు మరో గుడ్ న్యూస్..



అమరావతి: ఏపీలో మాజీ ఇంటెలిజెన్స్ ఛీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన ఏబీ వెంకటేశ్వరరావుకు కూటమి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ ఛీఫ్ గా పనిచేసిన ఏబీకి ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ సర్కార్ పలు అభియోగాలు మోపి సస్పెండ్ చేసింది. అప్పటి నుంచి ఆయన ఇబ్బందులు మొదల య్యాయి.తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఏబీకి వరుసగా గుడ్ న్యూస్ లు అందు తున్నాయి .విపక్షాలపై నిఘా పెట్టేందుకు ఇజ్రాయెల్ నుంచి నిఘా పరికరాలు కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారంటూ ఏబీ వెంకటేశ్వరరావుపై గత వైసీపీ ప్రభుత్వం అభియోగాలు మోపి సస్పెండ్ చేసింది. కోర్టులో ఊరట లభించినా తిరిగి సస్పెండ్ చేసింది. దీంతో సస్పెన్షన్ కాలంలో ఆయనకు చెల్లించాల్సిన జీత భత్యాల్ని కూడా నిలిపేసింది. ఆ తర్వాత సుప్రీంకోర్టు వరకూ వెళ్లి ఆయన క్లీన్ చిట్ తెచ్చుకున్నారు. ఆ తర్వాత ఆయన సస్పెన్షన్ లో ఉన్న కాలంలో జీత భత్యాలు చెల్లించాల్సి ఉంది. అయినా వీటిని చెల్లించకుండా ఆలస్యం చేశారు.తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏబీ వెంకటేశ్వరరావు వ్యవహారంలో జరిగిన తప్పిదాలను సవరించడం ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఆయనపై గత వైసీపీ ప్రభుత్వం నమోదు చేసిన అభియోగాల్ని కూటమి సర్కార్ ఉపసంహ రించుకుంది. ఇప్పుడు గత వైసీపీ ప్రభుత్వంలో ఆయన రెండుసార్లు సస్పెండ్ అయిన కాలాన్ని క్రమబద్ధీకరిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయనకు అప్పట్లో సస్పెన్షన్ కాలం లో బకాయి ఉన్న జీత భత్యాల్ని చెల్లించబో తున్నారు. సస్పెన్షన్ వేటు పడకపోతే ఆయనకు ఎంత ఇస్తారో ఆ మొత్తం చెల్లింపుకు ఆదేశాలు ఇచ్చింది.

## అన్నదాతల అభ్యున్నతికి కృషి చేయాలి: ఏలూరి సాంబశివరావు

- లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములన్నీ పునరుద్ధరించాలి
- స్కీములను రైతుల భాగస్వామ్యంతో పనిచేసేలా చూడాలి
- దళారులకు తావు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి
- ఎన్ఆర్ఈజీఎస్ వర్క్స్ త్వరగా పూర్తి చేయండి






రాయల్ జర్నలిజం(పర్చూరు) జనవరి 28: అన్నదాతల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ అన్నదాతలకు కూటమి ప్రభుత్వం భరోసానిస్తుందన్నారు. అన్నదాతల సంక్షేమానికి అభివృద్ధికి పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు జిల్లా వ్యాప్తంగా అనేక మూత పడ్డాయని గత ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు నిర్వీర్యం అయ్యాయన్నారు. అన్ని స్కీములు పనిచేసేలా చూడాలని అధికారులు ఆదేశించారు. రైతుల భాగస్వామ్యంతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు పనిచేసే వారికి అప్పగించాలన్నారు. ధాన్యం కొనుగోలు లక్ష్యాలను అధిగమించామని ఇంకా రైతుల వద్ద ధాన్యం నిలువ ఉందన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. దళారుల ప్రమేయాన్ని అరికట్టి రైతులకు భరోసా ఇవ్వాలన్నారు. ప్రతి గింజను మద్దతు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే రోడ్లన్నీ మరమ్మత్తులు చేపట్టామని మిగిలిన రోడ్ల మరమత్తులు త్వరితగతిన పూర్తి చేయా లన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ వర్కులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. పనులు పూర్తయిన వాటికి తక్షణమే బిల్లులు చెల్లిం చేలా చూడాలన్నారు. సిసి రోడ్లు డ్రెయిన్లు నాణ్యత ప్రమా ణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో 2014 19 అభివృద్ధి పనుల బిల్లులు నిలిపివేశారన్నారు. ప్రధానంగా ఎస్ డి ఎఫ్ , డిఎంఎఫ్ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ పనుల కు సంబంధించి బిల్స్ అన్ని వైసీపీ నేతలకు అనుకూ లమైన వారికి ఇచ్చి మిగతా బిల్లులు నిలిపివేశారని వాటిపై విచారణ చేసి బిల్లులు చెల్లించేలా చూడా లన్నారు. జిల్లా అభివృద్ధి సంక్షేమానికి, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసే మంచి పేరు తీసుకురా వాలన్నారు. ఈ ఈ సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ వెంక ట మురళి, ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు వేగేశన నరే ంద్ర వర్మ ,నక్కా ఆనందబాబు కొండయ్య లు పాల్గొన్నారు.

# పొలంలో కంచె మాయం... దొంగలను టార్గెట్ చేస్తున్న దొంగలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 28: అన్నదాతలకు కొత్త కష్టం వచ్చింది. ధాన్యం కొనే నాథుడు లేక రైతు కంట కన్నీరు మిగులుతుండగా ఇప్పుడు దొంగలు కూడా రైతులనే లక్ష్యంగా చేసుకున్నారు. వ్యవసాయ పొలానికి చుట్టూ వేసుకున్న కంచెను దొంగతనం చేయటం కలకలం సృష్టిస్తుంది. పట్టణంలోని ప్యాడిసన్ పేట జగనన్న కాలనీ హైవే పక్కన ఉన్న పొలానికి రైతు చుట్టు కంచే వేసుకునగా సోమవారం రాత్రి దొంగలు కట్టర్ల సహాయంతో ఫినిషింగ్ తీగను దొంగిలించారు. గత కొన్ని రోజులుగా పట్టణంలో దొంగలు ద్విచక్ర వాహనాలు, జగనన్న కాలనీలో మోటార్లు ఇలా రోజుకు ఏదో ఒక దొంగతనం చేస్తూనే ఉన్నారు. దొంగలు కేవలం రోజువారి కూలీ కోసమే దొంగతనాలు జరుగుతున్నట్లు వెల్లడవుతుంది. ఒకపక్క పండిన పంటను కొనే నాథుడు లేక రైతు కంట కన్నీరు కారుస్తుంటే మరో పక్క ఈ విధమైన దొంగతనాలు జరగటం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. ఏది ఏమైనప్పటికీ పోలీసులు గస్తీ పెంచి దొంగతనాలు అరికట్టాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

# సముద్రంలో చేపల వేట ద్వారా జీవనం సాగించేవాళ్ళం మాకు న్యాయం చెయ్యండి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 28: సముద్రంలో వేటకు వెళ్లి తరతరాలుగా చేపల వేట మీదే ఆధారపడి తాము జీవిస్తున్నామని మత్స్యకారులు తెలిపారు. మంగళవారం బాపట్ల మండలం అడవి పంచాయతీ రామచంద్రపురం గ్రామ ప్రజలు సముద్రం పై వేట చేస్తూ 200 కుటుంబాల ఆధారపడి ఉన్నామని మంగళగిరి జనసేన పార్టీ జనవాణి కార్యక్రమంలో 150 మంది బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో అర్జీ సమర్పించారు. తరతరాలుగా సముద్రం పై చేపల వేట చేస్తూ జీవిస్తున్నామని, తమకు ఎలాంటి స్థిర చరస్తులు లేవని కేవలం చేపల వేట ద్వారానే కొన్ని తరాలుగా జీవనం కొనసాగిస్తున్నమని తెలిపారు. సముద్రంలో కొన్ని సందర్భాలలో చేపలు వేటకు వెళ్లినప్పుడు చేపలు పడటం లేదని అలాంటి సమయంలో తీవ్ర ఆర్థిక ఆహార సంక్షోభానికి గురి అవుతున్నామని తెలిపారు. ఈ సమయంలోనే చుట్టుపక్కల నిర్మించిన మెరైన్ కంపెనీలలో కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నామని అన్నారు. అయితే చేపల వేట ద్వారా అరాచర ఉపాధి మాత్రమే లభిస్తుంది. ఈ స్థితిలోనే సముద్ర తీర భూభాగంలో ఉన్న మా బోటులను ఆ ప్రాంతం నుండి తొలగించమని గత ప్రభుత్వంలోనే శాసనసభ్యులు వారు వారి అనుచరులు మమ్ములను బాగా వేధించారని తెలిపారు. అప్పుడు మేము మత్స్యశాఖ అధికారులకి పై అధికారులకి అర్జీలు సమర్పించడం వలన అధికారులు మా వేటకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా సహకరించి ఉన్నారని తెలిపారు. ఈ ప్రభుత్వ హయంలో కూడా మా చేపల వేటకు సహకరించి చర్యలు చేపట్టమని అధికారులను ఆదేశించడం జరుగుతుందని తెలియజేశారు.

# వేగేశన ఆధ్వర్యం లో నిరుద్యోగ యువతీ,యువకులకు సువర్ణావకాశం కల్పిస్తున్నమెగా జాబ్ మేళా




రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 28: బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు , వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యం లో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండషన్ సౌజన్యంతో ఈ నెల 31వ తేదీ శుక్రవారం బాపట్ల నియోజకవర్గ0లోని నిరుద్యోగ యువతీ-యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని స్థానిక శాసనసభ్యుల వారి క్యాంప్ కార్యాలయంనుండి ఓ ప్రకటనలో తెలిపారు సుమారు 50కి పైగా కంపెనీలు 1000కి పైగా ఉద్యోగ అవకాశాలుకల్పించే అవకాశముందని, 10వ తరగతి అర్హత నుండి పి.జి వరకు అర్హులని, జాబ్ మేళా కు వచ్చేవారు ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో, విద్యార్హతల సర్టిఫికెట్లు తీసుకుని బాపట్ల పట్టణం లోని సూర్యలంక రోడ్డు లోని ఎజి కాలేజీ ఎదురుగా ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు రావలెనని,రిజిస్ట్రేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఉచితంగా చేసుకోవచ్చునని, రిజిస్ట్రేషన్ కొరకు 8500015566, 8179192707 లో సంప్రదించండి లేదా క్రింద ఇవ్వబడిన లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు మరియు పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన ఆఖరి తేదీ 30-01-2025 వరకు మాత్రమే.

# ఘనంగా జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు



రాయల్ జర్నలిజం(కొల్లూరు) జనవరి 28: జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా మంగళవారం కొల్లూరు ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ లో డ్రైవర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ డ్రైవింగ్ లైసన్స్ లేకుండా వాహనాలు నడపరాదు అన్నారు.టూ వీలర్ పై ప్రయాణించే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.రహదారి భద్రత మీద అవగాహన పెంచుకోవాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. అదేవిధంగా హెల్మెట్ లేకుండా టూవీలర్ డ్రైవింగ్ చేస్తే మోటర్ వెహికల్ చట్టం 194 వెయ్యి రూపాయల అపరాధ రుసుము, మూడు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడుతుందన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదు. మద్యం సేవించి వాహనం నడిపిన యెడల సెక్షన్ 185ప్రకారం ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా పదివేల రూపాయలు జరిమానా రెండు విధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ అంకమ్మరావు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రోడ్డుకి ఎడమవైపు మాత్రమే ప్రయాణం చేయాలని వాహన యజమానులు వెహికల్ యొక్కఫిట్నెస్ పాటించాలని అధిక లోడుతో రోడ్డుమీద వెళ్లరాదని రోడ్డు మీద తిరిగే ప్రతి ఒక్క డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ఎస్ఐ ఏడుకొండలు మాట్లాడుతూ ఏదైనా యాక్సిడెంట్ జరిగినప్పుడు అక్కడ ఉన్నటువంటి వ్యక్తి హాస్పిటల్ లో జాయిన్ చేస్తే వారి మీద ఎలాంటి కేసులు ఉండవని కోట్లు చుట్టూ తిరిగే అపోహలు నమ్మవద్దని తెలిపారు. అలాగే కొత్తగా సెంట్రల్ గవర్నమెంట్ వు డ్ సమా యాక్ట్ కిందా హాస్పటల్లో చేర్పించినటువంటి వ్యక్తికి ఐదువేల రూపాయలు బహుమానంగా ఇస్తారని తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్లు పరిమితికి మించి జనాలను ఎక్కించరాదని ప్రతి ఒక్కరు యూనిఫాం ధరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అధ్యక్షులు సుధాకర్ మరియు ట్రాక్టర్ యూనియన్ నాయకులు గళ్ళ శివ, కోటయ్య,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రాజు, వినయ్, కోటేశ్వరరావు. డ్రైవర్లు పాల్గొన్నారు.

# నిబద్ధతతో అంకితభావంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి

## పోలీస్ శాఖలో నిఘా విభాగం విధులు కీలకం: ముందస్తు సమాచారాన్ని వేగవంతంగా సేకరించాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 28: ముందస్తు సమాచారాన్ని వేగవంతంగా సేకరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి నిఘా విభాగ పోలీస్ సిబ్బందికి తెలిపారు. జనవరి 28 న మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా నిఘా విభాగ పోలీసులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిఘా విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ముందస్తుగా నిగూడ రహస్య సమాచారం సేకరించ వలసిన విధానం, వ్యవహరించ వలసిన తీరు తదితర విషయాల గురించి సమీక్షించి తగిన సూచనలు, మెళకువలు తెలియజేసినారు. పోలీస్ శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయడానికి ముందస్తు సమాచారం వేగవంతంగా సేకరించడం కీలకమని ఎస్పీ తెలిపారు. ముందస్తు సమాచారం సేకరించడం వలన ఆదిలోనే నేరాలను అరికట్టి శాంతి భద్రతలను పరిరక్షించవచ్చునన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. అట్టివారు ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉందని గ్రహిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అమ్మకం, వినియో గం వంటి వాటి మీద ప్రత్యేకంగా నిఘా ఉంచా లన్నారు. జిల్లాలో ఎక్కడైనా పేకాట, కోడిపం దాలు వంటి ఇతర అసాంఘిక కార్యకలాపాలు గురించిన ముం దస్తు సమాచారం ఉన్నతాధి కారులకు అందిం చాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వహించా లన్నారు. కచ్చితత్వంతో కూడిన సమాచారం వేగవంతంగా సేకరించి అందిం చాలన్నారు. ఎవరైనా విధులలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన, నిగూడ రహస్య సమాచారం సేకరించడంలో అలసత్వం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏస్.బి సిఐ నారాయణ, జిల్లా ఏస్.బి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత పై అవగాహన పెంపొందించుకోవలసిన అవసరం ఉంది: టి. కె. పరందామ రెడ్డి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 28: 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈ రోజు స్థానిక యార్లగడ్డ అన్నపూర్ణమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల నందు విద్యార్థినిలకు రహదరి భద్రత పై అవగహన సదస్సు జరిగింది. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరందామ రెడ్డి అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆక్సిడెంట్స్ కి గురి అవుతున్నారని, రోడ్ రూల్స్ పాటించకపోవడమే దీనికి కారణమని అన్నారు. విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత పై అవగాహన పెంపొందించుకోవలసిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు యాక్సిడెంట్ల బారిన పడితే మంచి భవిష్యత్ ను కోల్పోతారని రహదారిపై పై ప్రయాణించేటప్పుడు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసమే అని వాటిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన తెలిపారు. చీరాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతు టు వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, 4 వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చెయ్యడం అత్యంత ప్రమాదకరమని విద్యార్థులకు వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని అయన తెలిపారు. ఆక్సిడెంట్స్ జరగడానికి గల పలు కారణాలను విద్యార్థులకు వివరించారు. ఎన్.జి.ఓ రాజా సాల్మన్ వీడియో ప్రదర్శన ద్వారా ప్రమాదాలు జరగడానికి కారణాలను మరియు హెల్మెట్ ధరించడం వలన ఉపయోగాన్ని విద్యార్థులకు వివరించారు . ఇంకా ఈ సదస్సు లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. పి. నీలా కుమారి, కళాశాల సిబ్బంది మరియు అధిక సంఖ్య లో విద్యార్థినిలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆలోచనలను ప్రజల వద్దకు తీసుకువెళ్లే బాధ్యత అధికారులపై ఉంటుంది: కొలుసు పార్థసారథి

- మరమ్మతు పనులలో నాణ్యత పాటించకపోతే గుత్తేదారుల ఒప్పందాలను రద్దు చేయాలి
- అధికారులు శ్రద్ధతో పని చేస్తేనే పురోగతి ఉంటుంది
- సాగునీటి కాల్వల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నాం
- అమృతధార పథకం కింద ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించే ప్రక్రియ త్వరలో చేపడతాం

రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 28: ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికారులంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. సమావేశానికి వచ్చిన మంత్రులకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఘనంగా ఆహ్వానం పలికారు. సమావేశానంతరం ముగ్గురు మంత్రులు డిఆర్సి సమావేశంపై సంక్షిప్తంగా మీడియాతో మాట్లాడారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2017 నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి అధికారులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆలోచనలను ప్రజల వద్దకు తీసుకువెళ్లే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని, క్షేత్రస్థాయి సిబ్బంది నిబద్ధతతో పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. అప్పుడే పురోగతి సాధించగలమని అధికారుల్లో స్ఫూర్తినింపారు. ప్రజల ఇబ్బందులు తొలగించడానికి గుంతలు రహిత రహదారుల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రజల సుఖమైన ప్రయాణం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని, ప్రధాన రహదారులపై గుంతలు పూడ్చాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. మరమ్మతు పనులలో గుత్తేదారులు నాణ్యత పాటించకపోతే ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. గుంతలు పూడ్చే కార్యక్రమంలో జాప్యంపై పలువురు ప్రజా ప్రతినిధులు ఆర్ అండ్ బి అధికారులను ప్రశ్నించారు. దీంతో సి ఆర్ ఎఫ్, ఎండిఆర్ఎఫ్ పెండింగ్ పనులపై ఆయన ఆరా తీశారు. నిధులు ఇస్తున్నప్పటికీ ఎందుకు పనిచేయడం లేదని నిలదీశారు. నేటికీ పనులు ప్రారంభించకపోతే రద్దు చేయాలని, నిబంధనలు విస్మరించిన గుత్తేదారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గుత్తేదారులు సరిగా చేయకపోతే ఇంజినీరింగ్ అధికారులు ఏం చేస్తున్నారన్నారని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు శ్రద్ధతో పని చేస్తేనే పురోగతి ఉంటుందన్నారు. అమృతధార పథకం కింద ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించే ప్రక్రియ త్వరలో చేపడతామని జిల్లా ఇంచార్జి మంత్రి పార్థసారథి తెలిపారు. లే అవుట్ లలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. గతంలో జల జీవన్ మిషన్ పనులు వేగంగా చేపట్టకపోవడంతో నిధులు మురిగిపోయాయన్నారు. ఆ నిధులను అమృతధార పథకం కింద తెప్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందన్నారు. కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు. సాగునీటి కాల్వల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు మేలు జరిగేలా ప్రజా ప్రతినిధుల సహకారంతో ఆయా నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించేలా డి పి ఆర్ సిద్ధం చేయాలన్నారు. కాల్వలలో తూటికాడ తొలగించాలని, మరమ్మతు పనులు వేగంగా చేపట్టాలన్నారు. 92 ఎత్తిపోతల పథకాల కింద 1.07 లక్షల ఎకరాలు పంటలు సాగు అవుతుండగా, 67 పథకాలు మాత్రమే పని చేస్తున్నాయన్నారు. తాత్కాలిక మరమ్మతులు, శాశ్వత సమస్యల పరిష్కారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పి ఎం ఏ వై కింద మంజూరు చేసిన గృహాలు డిసెంబర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి తెలిపారు. కేంద్రం ఇచ్చిన గడువులోగా నిర్మాణాలు చేయలేకపోతే నిధులు మురిగిపోతాయన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో గృహాల నిర్మాణం వేగంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వందరోజుల పని దినాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రూ.110 కోట్లతో బాపట్లలో ఉపాధి పనులు జరుగుతుండగా, రూ.31 కోట్ల పనులు మిగలడంపై అసహనం వ్యక్తం చేశారు. గడువులోగా లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. కూలి దినాలు పెరగడం ద్వారా నిరుపేదలకు జీవనోపాధి దొరుకుతుందన్నారు. టిఏ, ఎఫ్ఏ ఉద్యోగాల భర్తీకి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఇప్పటికే ఆయా



లేఅవుట్ లలో నిర్మాణం పూర్తిచేసిన గృహాలను ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రారంభించాలని మంత్రి చెప్పారు. లేవట్లలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని బాపట్ల జిల్లాలో సమర్థంగా నిర్వహించడంపై అధికారులను మంత్రి అభినందించారు. ఇసుక తవ్వకాలు, విక్రయాల వద్ద ఎలాంటి సమస్యలు రానివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సూర్యలంక, చీరాల బీచ్ అభివృద్ధిపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని జిల్లా ఇంచార్జి మంత్రి పార్థసారథి చెప్పారు. సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97 కోట్లతో డిపిఆర్ సిద్ధం చేసి కేంద్రానికి నివేదించామన్నారు. సర్వీస్ సెక్టార్లు పెరిగితే ఉపాధి అవకాశాలు, ఆదాయం వృద్ధి అవుతోందన్నారు. ఇందుకోసం రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించేలా సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. బాపట్ల జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, మరో ఏడు వేల మెట్రిక్ టన్నుల సేకరణకు ప్రభుత్వం తాజాగా అనుమతించిందని జిల్లా ఇంచార్జి మంత్రి తెలిపారు. 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. మరో 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానుందని చెప్పారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. విద్యుత్ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సూర్య ఘర్ పథకం కింద 334 యూనిట్లు ఏర్పాటు చేశామని, మరింత విస్తరింప చేయడానికి బ్యాంకులు సహకరించాలన్నారు. అద్దంకి నియోజక వర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుంటామన్నారు. దెబ్బతిన్న పాత స్తంభాలను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. పొలాలలో ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు అరికట్టడానికి, రాగి కొనుగోలు చేసే వ్యక్తులను పట్టుకోవాలన్నారు. సాగు కాల్వల పెండింగ్ బిల్లులపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కొరిశపాడు ఎత్తిపోతల పథకం భూసేకరణ పూర్తి చేయాలని, సమీక్షలో చర్చించిన అంశాలపై అధికారులు పనిచేస్తేనే ఫలితం ఉంటుందన్నారు. ఆలస్యంగా వచ్చే ఖరీఫ్ సీజన్ పంటల దిగుబడి, ముందుగా వచ్చే రబీ దిగబడి అంశాలను డిఆర్సీలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ లో మత్స్య సంపద వృద్ధికి నాలుగు లక్షల చేప పిల్లలు వేయాలన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలు ఒకేసారి చేపలు పిల్లలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బల్లికురవ మండలంలోని కొనిదన, తదితర నాలుగు గ్రామపంచాయతీలలో ఏడు నెలలుగా పనులు చేయకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. సర్పంచులను సంప్రదించి పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద నిర్మించే తొమ్మిది అడుగుల సిసి రోడ్లతో ఇబ్బందిగా ఉందని, 15 అడుగులకు పెంచి నిర్మించాలన్నారు. బాపట్ల మండలం చింతగుంపల గ్రామంలో 80 స్తంభాలు నూతనంగా వేయాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలన్నారు. సాగునీటి కాల్వల మరమ్మతు పనులు అత్యవసరంగా చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. వెల్లటూరు కాల్వ పనులలో జాప్యం చేయరాదన్నారు. రేపల్లె నియోజకవర్గంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన తనిఖీలలో దస్త్రాలు చూపకుండా పలుమార్లు ఇబ్బందులు పెడుతున్న వ్యక్తులను సస్పెండ్ చేయాలని ఆదేశించారు.







వ్యవసాయ శాఖలో డ్రోన్ల వినియోగంపై శిక్షణ, అవగాహన కల్పించాలన్నారు. ఆక్వా హబ్ ఏర్పాటుకు అధికారులు శరవేగంగా పనులు చేపట్టాలన్నారు. రేపల్లె రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమం నాణ్యతలోపించిందన్నారు. టైల్స్ ముక్కలు వేసి గుంతల పూడ్చడం ద్వారా ప్రమాదం జరిగి నలుగురికి తీవ్ర గాయాలయ్యాయని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత లేకుండా పనిచేస్తే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారన్నారు. బాధ్యతగా పనిచేయండి, విధుల పట్ల శ్రద్ధ చూపాలని హెచ్చరించారు. బాపట్ల కు వైద్య కళాశాల నిర్మాణానికి మూడో విడతలో నిధులు విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రుణ సదుపాయం కల్పించాలని అధికారులకు సూచించారు. సూర్యఘర్ పథకానికి బ్యాంకుల సహకరించాలన్నారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటి నీరు సరఫరా చేయడానికి రూ.3,500 కోట్లతో డిపిఆర్ పంపామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అమృత ధార పథకం కింద 2.16 లక్షల గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి వేమూరు, రేపల్లె, బాపట్ల, చీరాల, పర్చూరు నియోజకవర్గాలలోని 18 మండలాలకు నీరు అందించేలా రూ.1,820 కోట్లతో నివేదించామన్నారు. నాగార్జునసాగర్ నుంచి ఐదు మండలాలకు నీరు ఇచ్చేలా రూ.450 కోట్లు, గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి రెండు మండలాలకు నీరు ఇవ్వడానికి రూ.200 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలో నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బాపట్ల ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా ప్రతిపాదనలు పంపగా మంజూరు ప్రక్రియలో ఉందన్నారు. ఎన్ ఆర్ సి కేంద్రం మంజూరు అయిందని, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కానుందన్నారు. డి ఆర్ సి లో సమీక్షించిన అంశాలన్నీ పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సాగు కాలువల ఆక్రమణ అరికట్టాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మంత్రిని కోరారు. డి బి సి రోడ్డుపై పాత బ్రిడ్జిని తొలగించి ఛానల్ వెడల్పు చేయాలన్నారు. కాల్వలపై లస్కర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎత్తిపోతల పథకాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రహదారుల మరమ్మత్తులు త్వరగా పూర్తిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. గుంతలు పూడ్చే కార్యక్రమంలో నాణ్యత లోపించడంతో ప్రజల అవస్థలు పడుతున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. సూర్యలంక బీచ్ నిర్వహణ పంచాయతీకి అప్పగించాలి లేదా పర్యాటక శాఖ బాధ్యత తీసుకోవాలని మంత్రిని కోరారు. అడవి గ్రామంలో అటవీ శాఖ భూమి సేకరించి బోట్ షికార్ అవకాశం కల్పించాలన్నారు. బీచ్ లో సౌకర్యాలు ఏర్పాటు చేసి, అభివృద్ధికి మరింత చొరవ చూపాలన్నారు. లంక గ్రామాలలో తాడిగిరి పాలెం, పోతుర్లంక ఎత్తిపోతల పథకలు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంత్రిని కోరారు. వివిధ పనులకు సంబంధించిన బిల్లులు నిలిచాయని, నిధుల విడుదలకు మండల స్థాయి అధికారులు పట్టించు కోవడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు. పర్చూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు నిర్వహణ అధ్వానంగా ఉందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు చెప్పారు. 40 వేల ఎకరాలు ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి రైతులు సాగు చేసుకుంటున్నారని, ప్రస్తుతం నష్టాలు చవిచూస్తున్నారని వివరించారు. రైతులను ఆదుకోవాలని అన్నారు. కొత్త లేఅవుట్లలో తాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు. సి ఆర్ ఎఫ్ నిధులతో రోడ్లు నిర్మించలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. రహదారులు సరిగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. మరమ్మత్తులు పనులు సరిగా జరగడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. చీరాల నియోజకవర్గం ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి ఉందని, మరమ్మతు పనులు వేగంగా చేపట్టాలని చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య మంత్రి దృష్టికి తెచ్చారు. అభివృద్ధి పనులకు ప్రతిపాదన పంపి నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# జగన్‌కు ఊహించని అస్త్రం ఇచ్చిన చంద్రబాబు-నిద్ర లేపే మరి..!



అమరావతి: ఏపీలో వైసీపీ ఐదేళ్ల పాలన తర్వాత జనం ఇచ్చిన భారీ మెజార్టీతో అధికారం చేపట్టిన కూటమి సర్కార్ అంచనాలకు తగినట్లుగా రాణించలేకపోతోందన్న ఫీడ్ బ్యాక్ ఎలాగో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు తాజాగా చేసిన ఓ ప్రకటన గత ఎన్నికల తర్వాత పూర్తిగా కుదేలైన విపక్ష వైసీపీకి వరంగా మారబోతోంది. ముఖ్యంగా గత ఎన్నికల తర్వాత మొక్కుబడిగా పోరాటాలు చేస్తూ జనంలోకి వెళ్లేందుకు ఆలోచిస్తున్న జగన్ ను తట్టిలేపేలా ఉంది.రాష్ట్రంలో అధికార ంలోకి రావడానికి కూటమి పార్టీలు ఎన్నో హామీలు ఉన్నాయి. వీటిలో సూపర్ సిక్స్ హామీలతో పాటు మ్యానిఫెస్టోలో చెప్పిన పలు అంశాలున్నాయి. అయితే ఎన్నికల హామీలు నిలబెట్టుకో వడంలో పూర్ రికార్డు ఉన్న చంద్రబాబు ఇప్పుడు మరోసారి యూటర్న్ కాని యూటర్న్ తీసుకున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని గణాంకాలతో జనం ముందుకొ చ్చారు. శరీరం ఆరోగ్యంగా లేకపోతే తగిన వైద్యం చేయాల్సిందే అంటూ కథలు చెప్పడం మొదలుపెట్టేశారు.అయితే గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇలా ఉందని చంద్రబాబుకు తెలియదా అంటే తెలుసు. అయినా భారీ ఎత్తున హామీలు ఇచ్చేశారు. అయితే చంద్రబాబు హామీల అమలు రికార్డుపై క్లారిటీ ఉన్నా అప్పట్లో జగన్ కు మరో అవకాశం ఇవ్వొద్దని భావించిన జనం కూటమికి జై కొట్టేశారు. దీంతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. సంక్షేమ పథకాల్లో పెన్షన్ల పెంపు హామీని మా త్రమే నిలబెట్టుకున్నారు. మిగతా హామీలు ఇప్పటివరకూ అమ లు కాలేదు. ఇదిగో అదిగో అంటూ వస్తున్న చంద్రబాబు నిన్న ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. ఆర్థిక పరిస్థితి బాగుపడ్డాక పథకా లు అమలు చేస్తామని చెప్పేశారు.మరోవైపు రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యాక సైలెంట్ గా ఉంటున్న వైఎస్ జగన్ తాజాగా ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపు వంటి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని నిరసనలకు పిలుపుని చ్చారు. రైతు భరోసా, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలు అమలు కావడం లేదంటూ మరో రెండు నిరసనలకు పిలుపి చ్చారు. అయితే వీటిలో వైసీపీ నేతలు, శ్రేణులు పాల్గొన్నా జగన్ మాత్రం దూరంగా ఉండిపోయారు. ఇప్పుడు పథకాల అమలు వాయిదా రూపంలో ప్రభుత్వం మరో భారీ అస్త్రం జగన్ చేతికి ఇచ్చింది. ఇంకా చెప్పాలంటే విపక్షంగా జనంలో ఉండాల్సిన జగన్ ఇంట్లోనే ఉండిపోతే ఎలా పోరాడాలి కదా అని గుర్తుచేసింది.

# మయసభను తలదన్నేలా మాజీ ఎమ్మెల్యే ఇల్లు..



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌ను తలదన్నేలా భారీ ఎత్తున విలాసవంతమైన ఇంటిని ఓ రాజకీయ నాయకుడు నిర్మించాడు. ఈ ఇంటికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అధునాతన సౌకర్యాలు, హంగులతో ఇంద్ర భవనంలా ఉంది ఈ ఇల్లు. అయితే, ఇదంతా ప్రజల సొమ్మేనని, ఆయన ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారని నెటిజన్లు అంటున్నారు. కానీ, బీజేపీ మద్దతుదారులు మాత్రం ఇది ఆయన వ్యాపారంలో సంపాదించుకున్నారని చెబుతుండటం గమనార్హం.సువిశాల ప్రదేశంలో అమెరికా అధ్యక్ష భవనాన్ని తలదన్నేలా.. మయసభను తలపించేలా ఓ మాజీ ఎమ్మెల్యే ఇంటిని నిర్మించుకు న్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఎక్స్ (ట్విట్టర్)లో ఓ యూజర్ పోస్ట్ ఈ వీడియోను పోస్ట్ చేయగా.. తెగ వైరల్ అవుతోంది. అధునాతన హంగులతో విలాసవంతమైన ఇంటిని ఆయన నిర్మించుకున్నారు. వైట్‌హౌస్‌లో కూడా ఇలాంటి సౌకర్యాలు ఉండవేమోనని నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడుకు చెందిన ప్రశాంత్ రంగసామి అనే నెటిజన్ పేరుతో ఉన్న ఖాతాలో ఈ వీడియోను షేర్ చేస్తూ "ఇది అమెరికా అధ్యక్షుడి నివాసం వైట్‌హౌస్ అనుకుంటే పొరపాటే.. మహారాష్ట్రకు చెందిన బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యేకు చెందిన ఇల్లు... ఆయన దగ్గర ఎంత డబ్బు ఉంటుందో ఊహించుకోండి" అని క్యాప్షన్ పెట్టాడు.ఈ వీడియోను చూసిన నెటిజన్లు అవును 'పేదవాడు పేదవాడిగానే మిగిలిపోతు న్నారు.".. 'పేదలు తమ ఇంటికి రంగులు వేయించుకోడానికి డబ్బుల్లేక సున్నంతోనే సరిపెట్టుకుంటున్నారు' అని రకరకాల కామెంట్లు చేస్తున్నాయి. అయితే, బీజేపీ అభిమానులు కూడా దీనికి కౌంటర్ ఇస్తున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆయన మంత్రులు, డీఎంకే నాయకులు ల్యాండ్ క్రూయిజర్, రేంజ్ రోవర్లు, బీఎండబ్ల్యూ వంటి ఖరీదైన కార్లలో తిరగడం లేదా? అంటూ ప్రశ్నిస్తున్నారు.అయితే, వైరల్ అవుతోన్న ఈ నివాసం.. మహారాష్ట్రకు చెందిన బీజేపీ నాయకుడు జగదీశ్ తుకారం ములిక్‌దిగా తెలుస్తోంది. ఆయన పుణేలోని వడగావ్ షెరీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2014 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా మొదటిసారి పోటీచేసి విజయం సాధించారు. రెండోసారి 2019 ఎన్నికల్లో మాత్రం ఎన్సీపీ అభ్యర్థి సునీల్ టింగ్రే చేతిలో పరాజ యం పాలయ్యారు. ఆ ఎన్నికల సమయంలో తనకు రూ.147 కోట్లకుపైగా ఆస్తులు న్నట్టు అఫిడ్‌విట్ సమర్పించినట్టు ఓ నెటిజన్ రిప్లయ్ ఇచ్చారు. 'తొలిసారి ఎమ్మెల్యే అయిన ఆయన రూ.147 కోట్లు ఆస్తులు.. వ్యవసాయంతో పాటు వ్యాపారం చేస్తున్న ట్టు అఫిడ్‌విట్‌లో పేర్కొన్నారు.. అతను దీన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ఉండా ల్సింది కాబట్టి ఇది నిరాధారమైంది అని నేను భావిస్తున్నాను' అని ట్వీట్ చేశారు.

# ఏపీలో హైదరాబాద్ రేంజ్‌లో 'హైటెక్ సిటీ 2'.. 500 ఎకరాల్లో డేటా సిటీ, ఆ జిల్లాకు మహర్దశ



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐటీ రంగంపై ఫోకస్ పెట్టింది .. రాష్ట్రానికి మరిన్ని కంపెనీలను తీసుకొచ్చే పనిలో ఉంది. అయితే విశాఖపట్నంలో ఐటీని మరింత విస్తరించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో డేటా సిటీని ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. 500 ఎకరాల్లో సిటీని ఏర్పాటు చేసి ప్రముఖ కంపెనీల కార్యాలయాలను అక్కడే ప్రారంభించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు పలు కంపెనీలతో చర్చించి ఒప్పించింది. డేటా సిటీకి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంను ఐటీ హబ్‌గా మార్చేందుకు ప్లాన్ చేస్తోంది.. దీని కోసం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో హైటెక్ సిటీలా.. విశాఖపట్నంలో డేటా సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు నగరంలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని డెవలప్ చేయాలనుకుంటోంది. అక్కడ హౌసింగ్ డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటు కంపెనీ లకు చోటు కల్పించాలని భావిస్తున్నారు. భవిష్యత్‌లో ఏఐ, డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా వంటి రంగాల్లో ఎక్కువ అవకాశాలు న్నాయని ప్రభుత్వం భావిస్తోంది.. ఆ అవకాశాలను అందిపుచ్చు కునే దిశగా విశాఖపట్నంలో డేటా సిటీపై ఫోకస్ పెట్టింది. విశాఖపట్నంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ గతంలోనే చెప్పారు. ఆ దిశగా విశాఖపట్నంలో డేటా సిటీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నారు. నగరంలో ఏర్పాటు చేయబోయే ఐటీ కంపెనీలను డేటా సిటీని కేంద్రంగా చేయాలని భావిస్తున్నారు. విశాఖపట్న ంలో గూగుల్ సంస్థ 80 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే డేటా సిటీ అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తోంది. గూగుల్ సంస్థ ఏఐ వినియోగం, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడానికి సహకరించేలా ఎంవోయూ కూడా చేసుకున్న సంగతి తెలిసిందే.విశాఖపట్నంలో టీసీఎస్ కూడా ప్రాజెక్టును విస్తరించబోతోంది. ఏపీ ప్రభుత్వం నగరంలో ఉన్న మేధా టవర్స్‌లో ఖాళీ స్థలాన్ని టీసీఎస్‌కు తాత్కాలికంగా కేటాయించిన సంగతి తెలిసిందే. నగరంలో మరో 90 రోజుల్లోనే టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభిస్తుందని చెబుతున్నారు. టీసీఎస్ ఆఫీస్ (శాశ్వ తం గా) కోసం 30 ఎకరాల భూమిని కూడా ప్రభుత్వం కేటాయించింది. అలాగే ఇన్ఫోసిస్ కొత్త క్యాంపస్ ఏర్పాటు కోసం నగరంలోని పలు ప్రదేశాలను పరిశీలించే పనిలో ఉంది. విప్రోను కూడా విస్తరణ కోసం విశాఖపట్నంకు తీసుకొచ్చేలా ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది. అంతేకాదు కాగ్నిజెంట్‌ను విశాఖ తీసుకొచ్చేందుకు మంత్రి లోకేష్ చర్చలు జరిపారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో కూడా మంత్రి లోకేష్ పలు ఐటీ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో సమావేశమ య్యారు. రాష్ట్రంలో ఐటీ రంగానికి ఉన్న అవకాశాలను వివరించారు.. ఈ మేరకు రాష్ట్రంలో కంపెనీలు ఏర్పాటు చేయాలని ఆహ్వాని ంచారు. ఇలా విశాఖపట్నాన్ని ఐటీ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు అండ్ టీమ్ దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సుకు హాజరైన సంగతి తెలిసిందే. త్వరలోనే ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడుల పెట్టేందుకు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు.

# ఏపీలోని ఈ 7 ఆలయాల్లో స్పెషల్ క్యూఆర్ కోడ్.. భక్తుల కోసం సరికొత్తగా, చాలా ఈజీ!



అమరావతి : ఏపీ ప్రభుత్వం ఆలయాల్లో ప్రత్యేకంగా క్యూ ఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఆలయాల్లో 'ఆలయ దర్శనంపై సర్వే' ను నిర్వహిస్తున్నారు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా భక్తులు దర్శనం, ఆలయాల్లో మౌలిక వసతులపై తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు అవకాశం ఇచ్చారు. ఈ మేరకు దేవాదాయశాఖ కమిషనర్ కె రామచంద్రమోహన్ ఆదేశాలు ఇచ్చారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలయాలకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన ఆలయాల్లో భక్తుల కోసం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలో ప్రధాన ఆలయాలకు వచ్చే భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఇబ్బందులు తెలుసుకోవడం కోసం దేవాదాయశాఖ వినూత్న కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. 'ఆలయ దర్శనంపై సర్వే' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు రాష్ట్రంలోని ఏడు ప్రధాన ఆలయాల్లో ప్రత్యేకంగా క్యూ ఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయవాడ, శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీశైలంలలోని ఆలయాల్లో క్యూఆర్ కోడ్‌లను అధికారులు ఏర్పాటు చేశారు.ఈ ఏడు ఆలయాల్లోని ప్రాంగణాల్లో ప్రత్యేకంగా కేటాయించిన ఈ కోడ్‌లను ప్రదర్శించాలని దేవాదాయశాఖ కమిషనర్ కె రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడు ఆలయాలకు వెళ్లే భక్తులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వారి దర్శన అనుభవం ఎలా ఉంది.. ఆలయాల్లో మౌలిక వసతులు, తాగునీరు, వాష్‌రూమ్ వంటి సౌకర్యాలపై వారి అభిప్రాయాన్ని తెలియజేయొచ్చు. భక్తులు వారి పేరు, మొబైల్ నంబరు నమోదు చేసి సబ్మిట్ చేయాలని అధికారులు సూచించారు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా వచ్చే ఫలితాలకు అనుగుణంగా అధికారులు తదుపరి చర్యలు తీసుకుంటారు. ఆలయాల్లో ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే ఆ మేరకు చర్యలు ఉంటాయి.ఇదే తరహాలో టీటీడీ కూడా భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటోంది. భక్తులకు అందించే సేవలపై, వారి సమస్యలను తెలుసుకునేందుకు ఫీడ్ బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేసింది. ఈ మేరకు టీటీడీ సేవలపై భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు డిజిటల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఇటీవల పాలకమండలి సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టీటీడీ జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన ఆలయాల్లో కూడా భక్తుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. భక్తులు చాలా ఈజీగా ఈ క్యూఆర్ కోడ్‌తో వారి ఫీడ్‌బ్యాక్‌ను తెలియజేయొచ్చు అంటున్నారు అధికారులు.

# ఏపీలో భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు.. ఆ 29 గ్రామాల్లో మాత్రం పెరగవు, కారణం ఏంటంటే!



అమరావతి : ఏపీలో భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపుపై రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 1 నుంచి ఛార్జీలు పెరుగతాయని.. కొన్ని చోట్ల తగ్గిస్తే.. మరికొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఛార్జీలు పెరిగినా సరే అమరావతిలో మాత్రం పెంచడం లేదన్నారు. గత ప్రభుత్వంలో చేసిన భూ అరాచకా లతో ప్రజలకు సమస్యలు ఎదురవుతున్నాయని.. వాటిని పరిష్కరించే పనిలో ఉన్నామన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఖరారు చేసిన భూముల రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వస్తాయని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రజలకు భారం కాకుండా.. గత ప్రభుత్వంలా కాకుండా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై నిర్ణయం తీసుకుంటా మన్నారు. రిజిస్ట్రేషన్ విలువల పెంపు గ్రోత్ కారిడార్లలో ఉంటుందన్నారు. రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ విలువల పెంపుపై ప్రజల అభ్యంతరాలు, సూచనల్ని కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచినా.. రాజధాని అమరావతి పరిధిలో 29 గ్రామాల్లో మాత్రం భూముల విలువలు పెంచడం లేదని మంత్రి తెలిపారు. అమరావతిలో పేదలను దృష్టిలో పెట్టుకుని అక్కడ ఈ ఏడాది విలువలు పెంచకూడదని నిర్ణయించామన్నారు. అయితే బుక్ వాల్యూ తక్కువే ఉందన్నారు మంత్రి.రాష్ట్రంలో భూ సమస్యల్ని రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించే పనిలో ఉన్నామని.. అవసరమైన చోట రీసర్వే చేస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదుల్ని స్వీకరిస్తున్నామని.. ఆ తర్వాత భూములకు సంబంధించిన సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరించి.. ఆ తర్వాత ప్రజలకు భూ హక్కులు కల్పిస్తామని చెప్పారు. విశాఖపట్నం జిల్లాలోని సింహాచలంలో పంచ గ్రామాల సమస్యపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటామని.. అక్కడ గ్రామాల భూములకు దేవాదాయ, ధర్మాదాయ శాఖకు భూములు ప్రత్యామ్నాయంగా ఇవ్వాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో చేసిన అరాచకాలు, తప్పులు చాలానే ఉన్నాయన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్. కొంతమంది నేతలు అధికారుల్ని చేతుల్లో పెట్టుకుని అక్రమాలు చేశారని.. ఈ విషయాన్ని ప్రస్తావించడం తనకే బాధగా ఉంద న్నారు. రాజకీయ నేతలు చెప్పినట్లుగా వారు ఎలా మారారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా తప్పులు చేసిన ఏ ఒక్కర్ని వదిలేది లేదని.. అవసరమైతే డిస్మిస్ చేస్తామ న్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా మం డాలనికో గ్రామంలో రీసర్వే చేస్తామని.. ముందుగా సమాచారం ఇచ్చిన తర్వాత సర్వే ప్రక్రియ చేపడతామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులపై కొందరు విజ్ఞప్తులిస్తున్నారు.. వాటిని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పేదలకు చెందిన భూముల వివరాలు మార్చే ప్రయత్నం చేసిన ప్రభుత్వం అధికారులపై చర్యలు ఉంటాయని చెప్పారు మంత్రి అనగాని సత్యప్రసాద్. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద భూముల క్రమబద్ధీకరణ (ఈ భూములు ప్రధానంగా గుంటూరు, విజయవాడ, విశాఖ నగరాల్లో ఉన్నాయి) గడువు తేదీని పొడిగించింది. ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీ వరకు దరఖాస్తుల్ని స్వీకరిస్తారు. గత మంతివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోగా.. తాజాగా రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

# ఏపీలో పదో తరగతి విద్యార్థులకు తీపికబురు.. ఇకపై సెలవు రోజుల్లో కూడా, కీలక ఆదేశాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులకు శుభవార్త చెప్పింది. ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై సెలవు రోజుల్లోనూ పదో తరగతి విద్యార్థుల కు మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర విద్యాశాఖాధికారుల నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో పదిలో మంచి ఫలితాల కోసం ఎస్సీఈ ఆర్టీ వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. పదో తరగతి విద్యార్థులకు తీపికబురు అందించింది. ఇకపై సెలవు రోజు ల్లోనూ టెన్త్ క్లాస్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిం చాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా శాఖ పది తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు 100 రోజుల ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ మేరకు ఫిబ్రవరి 2 నుంచి మార్చి 10 వరకు సెలవు రోజుల్లో కూడా టెన్త్‌క్లాస్ విద్యార్థులకు భోజనం అందించాలని ప్రభుత్వం సూచించింది. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలని అధికారులు తెలిపారు.'ఆంధ్రప్రదే శ్‌లో ఫిబ్రవరి 2వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ మధ్య రెండు రెండో శనివారాలు, ఆరు ఆదివారాలు ఉన్నాయి. ఆ తేదీల్లోనూ విద్యార్థులు పాఠశాలకు రావాల్సిఉంటుంది.. అందుకే ఆయా రోజుల్లో మధ్యాహ్న భోజనం పెట్టాలి. స్కూళ్లలో శనివారం నడిచే మెనూను పెట్టాలని, ఆదివారం మెనూగా సోమవారాల్లో జరిగేదానిని వండి వడ్డించాలి' అని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. టెన్త్ విద్యార్థుల కు పబ్లిక్ పరీక్షల వరకు ఎలాంటి సెలవులు లేకుండా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కూడా అధికారుల్ని ఆదేశించారు. మరోవైపు ప్రభుత్వం ఏపీ స్కూల్స్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టిన సంగతి తెలిసిందే. అలాగే మధ్యాహ్న భోజనానికి సంబంధించి మెనూలో మార్పులు చేశారు.. ఆయా జిల్లాల్లో ఆహారపు అలవాట్లను బట్టి మార్పులు చేసి కొత్త మెనూను ఇటీవల ప్రకటించారు. అంతేకాదు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని ఈ నెల నుంచి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు.. మొత్త 1,48,419 మంది విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. మంత్రి నారా లోకేష్ విజయవాడ పాయకాపురంలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్వవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 398 కాలేజీలు సమీపంలోని స్కూళ్లకు అనుసంధానంగా ఉన్నాయి.. అక్కడే భోజనాలను తయారు చేస్తారు. అయితే మిగిలిన 77 కాలేజీలను కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానం చేశారు.

# త్వరలో గురుకుల విద్యాలయాల్లో డిగ్రీ కోర్సులు ప్రారంభం..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల విద్యాలయాల్లో ప్రస్తుతం 5 నుంచి ఇంటర్మీడియట్ వరకు బాల బాలికలకు ప్రభుత్వం విద్యను అందిస్తుంది. అయితే ఈ గురుకుల విద్యాలయాల్లో ముున్ముందు డిగ్రీ సహా సాంకేతిక కోర్సులను కూడా ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఇటీవల శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పెదపవనిలోని బాలికల గురుకుల కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్, పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.

**ఇంటర్న్‌షిప్‌ల అనుమతుల్లో పారదర్శకత పాటించాలి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్న్‌షిప్‌ల కోసం రిజిస్టర్ చేసుకున్న కంపెనీలకు అనుమతులు ఇవ్వడంలో ఉన్నత విద్యామండలి పారదర్శకంగా వ్యవహరించాలని సాంకేతిక, ప్రొఫెషనల్ సంస్థల ఉద్యోగుల సంఘం (ఏపీటీపీఐఈఏ) అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి ఓ ప్రకటనలో అన్నారు. సెమిస్టర్ ఇంటర్న్‌షిప్‌లకు సంబంధించి కొన్ని కంపెనీలకే త్వరితగతిన అనుమతులు ఇస్తున్నారని అన్నారు. దీంతో విద్యార్థులు ఆ కంపెనీల్లోనే ఇంటర్న్‌షిప్‌కు నమోదు కావడానికి ఆస్కారం ఏర్పడుతోందని పేర్కొన్నారు.

**ఏపీ పాఠశాలల్లో పాలిసెట్‌పై అవగాహన కార్యక్రమాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో.. పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్‌పై అవగాహన కల్పించేందుకు అనుమతిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది పాలిసెట్ రాసే విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు, ఆయా కళాశాలల్లో ప్రవేశాలను ప్రోత్సహించేందుకు సాంకేతిక విద్యాశాఖ పాలిసెట్‌పై ప్రచారం నిర్వహిస్తోంది.

# ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు శుభవార్త.. వీరందరికి అకౌంట్‌లలో డబ్బులు జమ

అమరావతి :ఏపీ ప్రభుత్వం రైతులకు గుడ్‌న్యూస్ చెప్పింది. రైతులకు నగదు బదిలీ విధానంలో డబ్బుల్ని విడుదల చేసింది.. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాదికి సంబంధించి రాష్ట్వవ్యాప్తంగా మొత్తం 2,856 మంది రైతులకు రూ.4.32 కోట్లు విడుదల చేసింది. 2024 మేలో వర్షాలు, ఈదురుగాలులతో రైతులు పంట నష్టపోయారు.. ఈ మేరకు ఆ నష్టపరిహారానికి సంబంధించి డబ్బుల్ని విడుదల చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. గతేడాది (2024) మే నెలలో ఈదురుగాలులు, వర్షాలతో రైతుల పంటలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో పంటలు దెబ్బతిన్న 2,856 మంది రైతులకు రూ.4.32 కోట్లు విడుదల చేసింది.. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రైతులకు నగదు బదిలీ విధానంలో సొమ్ము అకౌంట్‌లలో జమ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆదేశించింది. రైతులకు వరుసగా డబ్బుల్ని జమ చేస్తున్నారు. అంతేకాదు గత ప్రభుత్వ హయాంలో 2022 జులై, ఆగస్టులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరదలు ముంచెత్తాయి.. ఆ సమయంలో పశువులకు దాణా పంపిణీ చేసిన ఫెర్టైల్ గ్రీన్ సంస్థకు రూ.2.13 కోట్ల బకాయిలు కూడా విడుదల చేశారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మరోవైపు రాష్ట్రంలో ఈ ఏడాది 875 గ్రామాల్లో రైతు సంఘాలకు రూ.70 కోట్ల రాయితీతో డ్రోన్ల పంపిణీకి చర్యలు



తీసుకుంటున్నట్లు వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు తెలిపారు. 'రూ.10 లక్షల విలువైన డ్రోన్‌ను 80% రాయితీపై యాంత్రీకరణ కేంద్రాలకు అందిస్తున్నాము. నాణ్యమైన డ్రోన్ల ఎంపికకు సంబంధించి సాంకేతిక కమిటీ ఏర్పాటు చేశాము. త్వరలో నివేదిక అందుతుంది. రైతు సంఘాలు తమకు నచ్చిన డ్రోన్ కొనుగోలు చేసుకునే వీలు కల్పిస్తున్నాము' అన్నారు ఏపీ వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు.గతేడాది అక్టోబరు 15న ఈశాన్య రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. దక్షిణాది ప్రాంతంలో ఐదు వాతావరణ సబ్‌డివిజన్లలో విస్తారంగా వర్షాలు కురిశాయి. ఈ సీజన్‌లో బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో మొత్తం 9 అల్పపీడనాలు ఏర్పడ్డాయి. వీటిలో ఆరు బంగాళాఖాతంలో ఏర్పడగా.. ఒకటి దానా తీవ్ర తుఫాన్ కాగా, ఫెయింజల్ తుఫాన్‌లు బలపడ్డాయి. ఈ ప్రభావంతో కోస్తాంధ్ర, యానాంలో 282.3 మిల్లీ మీటర్లు.. అలాగే రాయలసీమలో 344.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. రాయలసీమలో సాధారణం (236.4 మిల్లీ మీటర్లు) కంటే 46 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది.అలాగే రాష్ట్వవ్యాప్తంగా వీవోఏలకు రెండు నెలల వేతనాలను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) పరిధిలో పనిచేసే వీవోఏలకు సంబంధించి రూ.40.68 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ డబ్బులు మొత్తాన్ని జిల్లా సమాఖ్య ఖాతాల్లో సోమవారం జమ చేసినట్లు అధికారులు ఉత్తర్వుల్లో తెలిపారు. అక్కడి నుంచి ఒకటి, రెండు రోజుల్లో వీవోఏల ఖాతాల్లోకి జమ చేస్తామంటున్నారు అధికారులు. రాష్ట్వవ్యాప్తంగా 25,456 మంది వీవోఏలు ఉండగా.. మరో మూడు నెలలకు సంబంధించిన వేతనాలు సీఎఫ్ఎమ్ఎస్‌లో పెండింగ్‌లో ఉన్నాయని.. వీటిని కూడా త్వరలో విడుదల చేస్తామని సెర్ప్ అధికారులు తెలిపారు.

# బటన్ నొక్కడం చేతకావట్లేదేటి?

అమరావతి: గత ఏడాది సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, సూపర్ 6 గ్యారంటీలు, ఇతర సంక్షేమ పథకాలను ఇప్పట్లో అమలు చేయలేమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఘాటుగా స్పందిస్తోంది. అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతోంది .హామీల అమలు విషయంలో చంద్రబాబు రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారంటూ ఆరోపణలు గుప్పిస్తోంది. వంచనకు పాల్పడ్డారంటూ విమర్శనా స్త్రాలను సంధిస్తోంది. ఎంతో రాజకీయ అనుభవం ఉందని చెప్పుకొంటోన్న చంద్రబాబు- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి అంచనా వేయకుండానే హామీలు ఇచ్చారా? అంటూ నిలదీస్తోంది.తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడారు. హామీలు ఇచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి చంద్రబాబుకు తెలియదా అంటూ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో సూపర్ 6 హామీలు అంటూ ఊదరగొట్టి..ఇవాళ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తప్పించుకోవడం దారుణమని అన్నారు. కొద్దిసేపటి కిందటే ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, వారికి మేలు కలిగించే సంక్షేమ పథకాల అమలు తీరు పట్ల చంద్రబాబు నిజస్వరూపం బయటపడిందని, ఆయనకు ఉన్న విశ్వసనీయత ఏమిటో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల హామీల గురించి ప్రశ్నిస్తే ఆర్థిక ఇబ్బందులు అనే పాట అందుకు ంటో న్నాడని గుడివాడ అమర్‌నాథ్ ఎద్దేవా చేశారు.ఇదే చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్- గతంలో హామీల అమలు విషయంలో జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి ఎన్నో విమర్శలు గుప్పించా రని గుర్తు చేశారు. ఇంట్లో కూర్చోని బటన్లు నొక్కుతున్నాడని, రాష్ట్రాన్ని శ్రీలంక చేశాడంటూ హేళనగా మాట్లాడారని పేర్కొన్నారు.తమ ప్రభుత్వ హయాంలో లక్షల కోట్ల రూపాయలు ఎక్కడికెళ్లాయో తెలియ ట్లేదంటూ చంద్రబాబు మాట్లా డటం విచిత్రంగా ఉందని గుడివా డ అమర్‌నాథ్ అన్నారు.



బటన్ నొక్కడం ద్వారా జగన్ 2.73 లక్షల కోట్ల రూపాయలను నేరుగా అర్హులైన లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారని వివరించారు. ఆ డబ్బు ప్రజల వద్దే ఉందని చెప్పారు.రాష్ట్రంలో కొత్తగా కట్టిన మెడికల్ కాలేజీలు, స్కూల్ భవనాలు, సచివాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చు చేసిన లెక్కలు చాలా క్లియర్‌గా ఉన్నాయని పేర్కొన్నారు. ఆ రోజు చంద్రబాబు సంపద సృష్టిస్తానని మాటిచ్చారని, అధికారంలోకి వచ్చాక కూటమి ప్రజా ప్రతినిధులకు బాబు సంపద సృష్టిస్తున్నా రని విమర్శిం చారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 పేరుతో ఇప్పుడు జనం ముందుకు వచ్చి చంద్రబాబు కొత్త నాటకం ఆడుతున్నా డని గుడివాడ అమర్‌నాథ్ ధ్వజమెత్తారు. 2047 వరకూ ప్రజలు సంక్షేమ పథకాల కోసం ఎదురు చూడాలా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే అలవాటు చంద్రబాబుకు ఎప్పుడూ లేదని చెప్పారు. హామీలు అమలు చేయకపోతే ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# గిరిజనుల ఆకలి తీరుస్తున్న సహజ సిద్ధ పంటలు.. పోషకాల నిలయం అడవి ఆకుకూరలు

విశాఖపట్నం: అక్కడ కోసేసిన వరి పొలాల్లోకి ఆ ప్రాంతంలో నివసిస్తున్న వలస గిరిజనులు పెద్ద సంఖ్యలో వెళుతున్నారు. వరి పంట కోసిన తర్వాత ఆ పొలాల్లో ఏముంటుంది. వీరంతా అక్కడికి వెళ్లి ఏం చేస్తున్నారు.. ఏం వెతుకుతున్నారు అనే కదా మీ అనుమానం. వారు ఎంతో పోషక విలువలు గల సహజ సిద్ధంగా దొరికే ఆహారం కోసం అక్కడ వెతుకుతున్నారు.. అంటే మీరు నమ్మగలరా.. ఏంటి అలాంటి విలువైన ఆహారం కోసేసిన వరి పొలాల్లో దొరుకుతుందా అనే అనుమానం కలగవచ్చు. ఈ స్టోరీ చదివితే మీ అనుమానాలన్నీ వెంటనే తీరిపోతాయి..మన దేశంలో ఒకప్పుడు ఉన్నంత ఆహార కొరత ఇప్పుడు లేదని భావిస్తాం. కానీ మైదాన ప్రాంతాల్లో అది కొంత వరకు నిజమే కావొచ్చు. కానీ, అటవీ, పర్వత, మారుమూల ప్రాంతాల్లో నేటికీ ఆహార కొరత ఉంది. ఇలాంటి ప్రాంతాల్లో కరువు వచ్చినప్పుడు అడవుల్లో పొలాల్లో సహజంగా దొరికే దుంపలు, పండ్లు, ఆకు కూరగాయలను తింటూ బతుకుతున్నారు గిరిజన, ఆదివాసీలు. అలాంటి వాళ్లల్లో ఛత్తీస్ ఘడ్ నుంచి వలస వచ్చిన కొందరు ఆదివాసీలు. ఇంట్లో సరుకులు లేనప్పుడు, కూలి పనులు దొరకనప్పుడు వారికి ఆరోగ్యకరమైన ఆహారం ప్రకృతే అందిస్తుంది.సహజంగా పల్లెల్లో పొలాల గట్లపైనా, కొండ దడుల్లో, వంకల దాపుల్లో పెరిగే సాగుచేయని ఆకుకూరలు, అటవీ ప్రాంతాల్లో లభించే దుంపలు తిని గిరిజనులు ఆరోగ్యంగా బతుకుతున్నారు. వీళ్లు పచ్చదనంతో నిగనిగలాడే పాలకూర, తోటకూరలు ఇతరత్రా ఆకు కూరలు మాత్రమే తినరు. పేరెప్పుడూ వినని వింతవింత ఆకుకూరలు, గింజలు, ధాన్యం, దుంపల్ని తింటారు. అందరూ తినే ఆహారంతో పోలిస్తే వారు తినేవన్నీ బలవర్ధకమైనవి.. మరింత ఆరోగ్యకరమైనవి.. ముఖ్యంగా రక్త ద్వేషాలు హరించే పులిచింతను మన ప్రాంతానికి వచ్చిన వలస గిరిజనులు ఇష్టంగా తింటారు. ఏలూరు జిల్లా కుక్కునూరు మండల పరిసర ప్రాంతాల్లో ఇప్పుడు ఖాళీగా ఉన్న వలస గిరిజనులు పులిచింత ఆకును సేకరించి ఇష్టంగా స్వీకరిస్తున్నారు. ఏడాది పొడవునా పొలం గట్ల మీద, పొలాల్లో ఈ రకం ఆకు కూర సహజంగా పండుతుంది. ఇప్పటి తరానికి దీని విలువ తెలియక పోవచ్చు కానీ ఆదివాసీలకు ఇదో ప్రధానమైన ఆహారం.ఎన్నో పోషకాలు కలిగిన పులిచింత ఆకు కూర రక్త దోషాలు హరించే మందుగా పని చేస్తుంది. రక్తస్రావం, తలనొప్పి, దంత సమస్యలు, కడుపు నొప్పి, మంట, అజీర్ణం,



నొప్పులు, వాపులు వంటి రోగాలకు ఇది మంచి ఔషదం అని గిరిజనులు నమ్ముతారు. ఈ ఆకు కూరను ఉడికించి తిన్నా, పచ్చిది నమిలి మింగినా బలవర్ధక పోషకాలు అందుతాయని గిరిజనులు చెబుతున్నారు. ఒక పులిచింత వంటి ఆకు కూర మాత్రమే కాదు అడవుల్లో.. పొలం గట్ల మీద తెలియని పంటలు చాలానే ఉన్నాయి. ఇవన్నీ ఆదివాసీలకు తెలుసు. ఇవి వారి రోజువారి ఆహారంలో భాగం కూడా.గ్లోబల్‌వార్మింగ్, వాతావరణ అసమతుల్యం, ప్రకృతి విధ్వంసం, చెట్ల నరికివేత.. వంటి కారణాలతో అటవీ వైవిధ్యం దెబ్బతింటోంది. మరోవైపు వ్యవసాయంలో ఆశించిన స్థాయిలో లాభాలు గడించకపో వడం, క్రిమి సంహారక మందుల వాడకం ఎక్కువైంది. దీని వల్ల సహజ పంటలు అంతరించి పోయే ప్రమాదం ఏర్పడింది. పూర్వం ప్రత్యేకంగా సాగు చేయాల్సిన పని లేకుండా వందల రకాల సహజ పంటలు ప్రకృతిలో లభించేవి. ప్రస్తుతం ఇలాంటి ప్రకృతి ఆధారిత పంటల్లో కొన్నే లభిస్తున్నాయి. మన చుట్టూ పనికొచ్చే మొక్కలే చాలా ఉంటాయి. వాటిని గుర్తించి, వాడుకుంటే ఎంతో మంచిది. పొలాల్లోనే కాదు, ఖాళీ ప్రదేశాల్లో, పెరటితోటల్లో సాగు చేయని ఆకుకూర మొక్కలు చాలానే ఉంటాయి. వీటి గురించి తెలుసుకునే ప్రయత్నం చేయకుండా, పీకి పారెయ్యడమో లేక కలుపు మందులు చల్లి నాశనం చెయ్యడమో చేస్తున్నారు. కళ్ల ముందున్న సమృద్ధి పోషకాహారాన్ని తినకుండా.. పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. ప్రకృతి ప్రసాదించిన ఈ విలువైన ఆకుకూరల్ని గుర్తించి ఆహారంగా తీసుకుంటే మేలు జరుగుతుందని పలువురు భావిస్తున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Safeguarding data

By emphasising informed consent, data security and accountability, the proposed guidelines seek to balance innovation with regulationIndia has made a landmark move toward establishing a robust data protection framework with the release of the draft Digital Personal Data Protection Rules, 2025. This follows the passage of the Digital Personal Data Protection Act, 2023, by Parliament in August 2023. While the Act is yet to be implemented, the draft rules provide a glimpse into the envisioned system for managing and safeguarding personal data in the digital age. The draft rules emphasise transparency, particularly in mandatory notice requirements to ensure individuals, referred to as data principals, are well-informed before consenting to the collection and processing of their data. These notices must be standalone documents, free from being buried in terms of use or privacy policies. By allowing flexibility in their format, the rules aim to strike a balance between clarity and practicality, enabling organisations to provide meaningful notices without undue rigidity. Another critical element is the obligation on data fiduciaries to implement reasonable security safeguards to protect personal data. While baseline measures are outlined, businesses are given the flexibility to tailor these safeguards to their specific contexts, avoiding a one-size-fits-all approach.In the event of data breaches, fiduciaries must notify affected individuals and the Data Protection Board of India. However, the rules lack clarity on notification timelines, requiring disclosure 'without delay' but failing to define what constitutes a reasonable timeframe. The dual-stage notification process, involving an initial report followed by a detailed submission within 72 hours, may pose practical challenges in meeting such requirements. Retention of personal data is another area of focus. The draft advocates for data erasure once the purpose of processing is fulfilled. However, prescribed retention periods are limited to specific entities such as large e-commerce platforms and social media intermediaries, leaving others to set their own timelines. This selective approach may create inconsistencies in compliance practices. Provisions for cross-border data transfers add complexity by restricting personal data movement to jurisdictions identified by the Indian government. This requirement introduces additional compliance steps for organisations but leaves questions about handling existing data in restricted jurisdictions. The concept of consent managers, introduced in the Act, is further elaborated in the draft rules. These intermediaries will help individuals manage their data rights through interoperable platforms, potentially simplifying compliance for businesses but also increasing operational costs. Despite its progressive stance, the draft has drawn criticism for perceived vagueness and delayed release. Concerns include the overreach of localisation mandates, ambiguous provisions for minors' data protection, and the practical difficulties of verifying parental consent. While challenges remain, the draft rules represent a significant step toward aligning India's data protection framework with global standards.

# Pakistan's shift from Taliban to regional realignment

Since the Taliban's resurgence in 2021, South Asia has faced profound geopolitical shifts, revealing Taliban fractures and amplifying extremist threats Since the Taliban's resurgence in Afghanistan in 2021, South Asia has experienced profound shifts in its regional dynamics. What initially appeared to be a strategic victory for Pakistan has instead revealed deep fractures within the Taliban, the emergence of internal resistance movements, and a growing threat from extremist factions. These developments have forced Pakistan's intelligence services, particularly the Inter-Services Intelligence (ISI), to recalibrate their strategy.Historically, the ISI concentrated its support on the Southern Wing of the Taliban (SWIN), a Pashtun-led faction. However, recent changes indicate a pivot toward engaging the Afghan-Wing Intelligence Network (AWIN), which collaborates with non-Pashtun factions, most notably the National Resistance Front (NRF). This faction, led by Ahmad Massoud, has gained significant traction in northern Afghanistan, challenging the Taliban's hold.This strategic shift by the ISI has implications far beyond Afghanistan's borders, influencing neighbouring countries such as India, Tajikistan, and Bangladesh. Pakistan's growing support for the NRF, coupled with the recent visit of the ISI chief to Bangladesh, highlights a broader regional strategy aimed at reshaping South Asia's security dynamics and diplomatic alignments.

ISI's Strategic Shift: From SWIN to AWIN


For decades, Pakistan's policy in Afghanistan has revolved around supporting the Southern Wing of the Taliban (SWIN), a predominantly Pashtun-centric faction. This alignment was rooted in Pakistan's desire to maintain influence in Afghanistan while countering India's regional presence. Leaders like Mullah Omar and Hibatullah Akhundzada embodied the Taliban's Pashtun-dominated leadership, aligning closely with Pakistan's ideological and strategic objectives. However, the Taliban's return to power in 2021 has not unfolded as Pakistan had hoped. Instead of consolidating power and stabilising Afghanistan, the Taliban has struggled to govern effectively. Its failure to establish an inclusive government and address the growing threat posed by ISIS-K (Islamic State Khorasan), Tehrik-e-Taliban



Pakistan (TTP), and other extremist groups has led to widespread instability. Furthermore, resistance movements like the NRF, composed of Tajiks, Uzbeks, and Hazaras, have challenged Taliban rule in northern Afghanistan, particularly in the provinces of Panjshir, Badakhshan, and Takhar.In response to these developments, Pakistan has shifted its focus from SWIN to AWIN, which prioritises engagement with non-Pashtun factions such as the NRF. By supporting AWIN, Pakistan is acknowledging that a fragmented Afghanistan, divided along ethnic lines, could better serve its strategic interests than a centralised Taliban-led government. This approach also enables Pakistan to counter India's influence in Afghanistan, as India has historically allied with non-Pashtun factions, providing them with military, economic, and diplomatic support.The NRF and Non-Pashtun Resistance: Pakistan's New Allies The National Resistance Front (NRF), led by Ahmad Massoud, has emerged as the primary opposition to the Taliban. Ahmad Massoud, the son of the legendary Northern Alliance leader Ahmad Shah Massoud, has rallied Tajiks, Uzbeks, and Hazaras under the NRF banner. These ethnic groups have long been marginalised under the Taliban's Pashtun-dominated rule. The NRF's guerrilla warfare tactics have posed a significant challenge to the Taliban, particularly in northern Afghanistan.Pakistan's engagement with the NRF through AWIN presents several advantages. First, it weakens the Taliban's hold on power, which serves Pakistan's goal of maintaining leverage in Afghanistan. Second, it ensures that Afghanistan remains politically fragmented, preventing any single faction from dominating the region. This fragmentation allows Pakistan to exert influence over multiple stakeholders, including the NRF, which could align with Pakistan's interests more closely than the Taliban has. However, this strategy is fraught with risks. The NRF has historically been aligned with India, which has supported non-Pashtun groups in Afghanistan as a counterbalance to Pakistan's influence. If India perceives Pakistan's engagement with the NRF as a threat to its interests, it could escalate tensions in the region.Bangladesh: The ISI Chief's Visit and Its Implications: Another significant development in this evolving regional strategy is the recent visit of the ISI chief to Bangladesh. This visit underscores Pakistan's intent to strengthen ties with Bangladesh at a time when South Asia's geopolitical landscape is in flux. While Bangladesh has traditionally maintained a policy of non-interference in Afghanistan's internal affairs, the growing instability in the region has implications for its own security. Pakistan's outreach to Bangladesh serves multiple purposes.First, it seeks to counterbalance India's influence in the region. Bangladesh, with its strategic location in South Asia and its growing economic importance, is a key player in regional geopolitics. Strengthening ties with Dhaka could provide Pakistan with a valuable ally in its broader regional strategy.Second, Pakistan is likely seeking cooperation with Bangladesh on counterterrorism efforts. The rise of extremist groups like ISIS-K and the TTP in Afghanistan poses a threat not only to Pakistan but also to neighboring countries, including Bangladesh. The ISI's interest in intelligence-sharing and counterterrorism collaboration reflects a recognition of these shared security concerns.Finally, the visit signals Pakistan's broader strategic aims in South Asia. By engaging with Bangladesh, Pakistan may be seeking to secure a favorable diplomatic position in anticipation of further instability in Afghanistan. Bangladesh's strategic location near the Bay of Bengal and its potential role in regional security frameworks make it an important partner for Pakistan's evolving strategy. India's Strategic Calculus: India, as a dominant power in South Asia, has a vested interest in Afghanistan's stability. Historically, India has supported non-Pashtun groups like the Northern Alliance and the NRF, providing them with military and economic aid. India's objectives in Afghanistan are twofold: countering Pakistan's influence and preventing the region from becoming a haven for terrorism. The ISI's shift toward supporting the NRF complicates India's strategic calculations. On the one hand, this development aligns with India's historical support for non-Pashtun factions.On the other hand, Pakistan's involvement in the NRF could undermine India's influence over the group and create new challenges for its regional strategy. To navigate this complex landscape, India will need to carefully balance its engagement with Afghan resistance movements while avoiding actions that could escalate tensions with Paki stan.Tajikistan's involvement in Afghanistan's evolving dynamics is significant due to its strong ethnic, cultural, and linguistic ties with Afghanistan's Tajik population. Tajikistan has consistently opposed Taliban rule, citing concerns over the marginalisation of Tajiks and the destabilising effects of Taliban policies on its borders. As a result, Tajikistan has become a key supporter of the NRF, providing it with logistical and political backing.Pakistan's engagement with the NRF through AWIN creates an opportunity for cooperation with Tajikistan. Both countries share an interest in countering the Taliban and preventing Afghanistan from becoming a breeding ground for extremist groups. However, Tajikistan must balance this cooperation with its relationships with other regional powers, including Russia and China, which have their own stakes in Afghanistan's stability.The evolving situation in Afghanistan is reshaping the strategic landscape of South Asia. Pakistan's shift from supporting SWIN to engaging with AWIN and the NRF reflects a broader recalibration of its regional strategy. This approach aims to weaken the Taliban, counter India's influence, and maintain Pakistan's leverage in Afghanistan's fractured political environment. For countries like India, Tajikistan, and Bangladesh, these changes present both opportunities and challenges. Each nation must navigate the complexities of Afghanistan's internal politics, the shifting allegiances of various factions, and the broader geopolitical competition between Pakistan and India.

# Quick commerce and the promise of India's evolving e-commerce

India stands at the cusp of a retail revolution, driven by the rapid ascent of Quick Commerce and the evolving e-commerce landscapeIn this new-age era, India is transitioning rapidly to a faster delivery model known as Quick Commerce (Q-Commerce).Given India's massive population, it is unsurprising to witness an annual growth rate of up to 300 per cent in Q-Commerce, a subset of the burgeoning e-commerce sector. Unlike traditional e-commerce, Q-Commerce focuses on meeting daily consumer needs, making its astronomical growth remarkable as it started from scratch.The seamless experience enjoyed by younger consumers has been a key growth driverfor this industry. Even speciality retailers like Sangeetha have innovatively combined physical stores with quick commerce to deliver electronic gadgets such as mobile phones, laptops, and other devices in record time. This model, however, requires further development to include non-banking financial companies (NBFCs), enabling easier purchasing options for high-value items like electronics. Integrating NBFCs into this ecosystem would provide value-added services that could drive growth across the retail sector as a whole.India has been deliberating on an e-commerce policy since 2018. However, progress has been slow, with several delays. In 2019, the Ministry of Commerce and Industry released a draft national e-commerce policy after extensive discussions with industry stakeholders. Yet, with the industry undergoing a paradigm shift, the wait for this policy has become too long.In August 2024, Union Commerce and Industry Minister Piyush Goyal assured that the policy would be announced soon, highlighting critical issues it aims to address. The minister stressed the importance of transparency in algorithms used on online platforms, emphasising that they should neither manipulate nor unduly influence consumer choices. Additionally, he underlined the need for authenticity in online ratings and reviews, ensuring they reflect genuine customer experiences. Misleading advertisements on e-commerce platforms were also identified as a pressing concern, with calls for their elimination to maintain trust and integrity in the digital marketplace.With the budget session approaching, there is an opportunity to address these long-pending policy issues. While discussions on the draft e-commerce policy have almost concluded, the final proposal awaits approval. Reports suggest that the government is finalising the draft e-commerce policy, and the industry hopes it will be introduced during the budget session.



Parliamentary discussions could make the policy more robust, fostering a win-win situation for all stakeholders.The new policy is expected to strike a balance between protecting small businesses and supporting large e-commerce platforms. Creating a regulatory environment conducive to growth would not only safeguard domestic entrepreneurs but also promote "Make in India" initiatives. A well-structured policy would encourage innovation and competition while ensuring consumer interests remain a priority.Both e-commerce and Q-Commerce are redefining the way consumers shop, albeit with distinct approaches. E-commerce prioritises variety and cost-effectiveness, while Q-Commerce emphasises speed and convenience. The evolution of these models highlights the need for businesses to balance customer satisfaction, operational efficiency, and sustainability. The retail sector's adoption of cutting-edge has played a pivotal role in optimising business operations. New technologies enable accurate predictions of order patterns, improve delivery timelines, and streamline inventory management, thereby enhancing overall business efficiency.This tech-driven optimisation is expected to dominate commerce in the years to come. As e-commerce and Q-Commerce continue to evolve, the focus will be on delivering a seamless and quick experience to consumers. Companies that excel in providing instant gratification through efficient delivery systems, innovative business models, and advanced technologies will gain a competitive edge in this fast-paced industry. The government has a pivotal role to play in fostering an environment where businesses can thrive. A robust e-commerce policy, introduced during the budget session, would address longstanding industry challenges and set the stage for sustainable growth.By ensuring transparency, authenticity, and fair practices, the policy can instil confidence among consumers and businesses alike. The industry's expectations from the upcoming budget are high. Stakeholders hope for a policy framework that nurtures innovation, encourages investment, and supports small and medium enterprises while holding larger players accountable for ethical practices.


# Indian Railways: Connecting India and driving progress

With a focus on reducing costs, increasing speed and expanding logistics, Indian Railways drives India's progress and unityEvery journey by train across India tells a story of the destinations reached and the people brought together to bridge gaps that geography and society once created. Indian Railways has a rich legacy that has been around for more than 170 years, with its recognition as the fourth-largest railway network in the world.Of late, two large projects have captured the country's attention, reflecting the transformative vision of Prime Minister Narendra Modi's leadership. He inaugurated the Jammu Division, which addresses a long-standing demand and precedes the first direct train service to Kashmir in six decades. This will be the 70th railway division of the Indian Railways and the 6th under Northern Railways, all set to energise this region's economy and fulfil a cherished dream of seamless connectivity.Equally important was the foundation stone he laid for the headquarters of the newly created South Coast Railway Zone. This 18th zone would unleash a new trade, agriculture and tourism era, breathing fresh life into the local economy. Together, these achievements underscore Indian Railways' role as a mode of transportation and a driver of growth and national unity.The recent decisions align with the 2015 Railway Reforms report by economist Bibek Debroy, which recommended empowering field officers, General Managers, and Divisional Railway Managers. The government has implemented most of these suggestions, including creating a new division and zone to enhance the railways' competitiveness. Additionally, initiatives like Vande Bharat trains and the KAVACH safety system focus on integrating technology. The establishment of Gati Shakti Vishwavidyalaya and the creation of the 'Rashtriya Rail Sanraksha Kosh' (RRSK) on April 1, 2017, address safety concerns, with a funding commitment of Rs 1 lakh crore for five years, recently extended with an additional Rs 45,000 crores for 2022-23. Indian Railways is progressing rapidly, but even powerful engines encounter challenges that require careful navigation.While celebrating current achievements, it's essential to identify potential obstacles ahead to maintain and accelerate momentum. Potential obstacles to growing at a faster rate require working simultaneously on increasing Share, Speed and reducing Service charges. Primarily 3 S Strategy. The first and foremost thing that Indian Railways should do is to reduce Service charges (Logistics Costs). According to the Economic Survey 2022-23, the current logistics costs in India are in the range of 14-18 per cent of GDP against a global benchmark of 8 per cent. While India has jumped up the rankings on the World Bank's Logistics Perform ance Index from 54 in 2014 to 44 in 2018 and up to 38 in 2023, there remains a competitive gap of almost $300 billion (Rs 26 lakh crore). This is a significant improvement, as India has moved up six places from 44th in 2018 and 16 places from 54th in 2014. Indian Railways has taken commendable strides in this direction through track electrification, improvement in digital logistics systems, and enhancement of freight handling. Building on these, there is a need for a time-bound plan to reduce logistics costs further. The key measures include increasing the share of rail in transporting bulk commodities, expanding terminal capacities, and ensuring last-mile connectivity efficiently. A policy to protect freight customers from cross-subsidisation and improve operational cost efficiency will also be pivotal in achieving global standards. The average speed of trains, both passenger and freight, is an area where Indian Railways has seen some success and has the potential for huge further improvement. The average speed of superfast trains in India is 55 km/hr, significantly lower than global benchmarks.With a greater focus on terminal infrastructure and capacity, this speed could immediately increase by 7 to 10 km/hr. On the other hand, the average speed of goods trains is officially recorded at 25 km/hr; however, customers often experience a much lower speed of 13-15 km/hr due to delays and inefficiencies.To improve the efficiency of operations, customer satisfaction, and competitiveness, efforts should be made to enhance asset reliability, reduce detentions at terminals by increasing their capacity, and invest strategically in specific sections to increase speed.Finally, to increase the share of railways in the country's logistics, which currently stands at around 27 per cent, it is essential to pursue a strategic imperative relentlessly. While Indian Railways has done a commendable job modernising freight terminals and expanding its freight network, there is still room for improvement to make rail transport the preferred choice for logistics.Pricing must be competitive; rail freight charges should consistently remain cost-effective compared to road transport. Continuous investment in terminal improvements, enhancing customer experiences, and implementing customer-friendly policies will enable Indian Railways to further contribute to national logistics.These initiatives position rail transport as the cornerstone of India's logistics ecosystem, fostering sustainable economic growth. Moderni sing infrastructure and safety systems and introducing advanced trains have transformed the railways into a key driver of connectivity and logistics in India. As it embraces change, Indian Railways must focus on increasing its Share in the country's logistics movement, that too with higher Speed and lower Service cost (3 S Strategy). Doing so can continue connecting dreams and people like never before.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM







# గావస్కర్ పై బీసీసీఐకి రోహిత్ శర్మ కంప్లైంట్.. ఎందుకంటే?



దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ పై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఫిర్యాదు చేశాడని తెలిసింది. గావస్కర్ తీరు నచ్చక.. ఆయనపై బీసీసీఐకి కంప్లైంట్ ఇచ్చాడని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో బీసీసీఐ రివ్యూ మీటింగ్ నిర్వహించగా.. ఆ సమావేశంలోనే రోహిత్ శర్మ.. సునీల్ గావస్కర్ గురించి లేవనెత్తినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇంతకీ అసలు ఏం జరిగిందంటే?రీసెంట్ గా జరిగిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీతో పాటు ఇతర సిరీస్ ల్లోనూ కెప్టెన్ రోహిత్ శర్మ పేలవ ప్రదర్శన కొనసాగిస్తున్నాడు. దీంతో అతడి కెప్టెన్సీతో పాటు బ్యాటింగ్ తీరుపై చాలా విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే సునీల్ గావస్కర్ కూడా రోహిత్ ఆటతీరుపై విమర్శలు చేశారట. అయితే ఈ విమర్శలకు రోహిత్ నొచ్చుకున్నాడని తెలిసింది. అందుకే హిట్ మ్యాన్ బీసీసీఐకి ఫిర్యాదు చేశాడని సమాచారం.ఆస్ట్రేలియా పర్యటనలో తన ప్రదర్శన గురించి సునీల్ గావస్కర్ చేసిన కామెంట్స్ హద్దులకు మించి ప్రతికూల కామెంట్స్ చేశారని రోహిత్ సమావేశంలో చెప్పాడట. ఇతర క్రికెటర్లపై కూడా గావస్కర్ ఇలానే టూ మచ్ నెగటివ్ కామెంట్స్ చేస్తున్నారని, అలా చేయడం కరెక్ట్ కాదని అన్నాడట. "సునీల్ గావస్కర్ ఆటగాళ్లను మరీ ఇంత దారుణంగా విమర్శించడం సరికాదని రోహిత్ చెప్పాడు. గావస్కర్ చేసే విమర్శల వల్ల ఆటగాళ్ల మూడ్, మైండ్ సెట్ మారిపోతుంది. వారిపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఇలాంటి విమర్శలను తీవ్రంగా పరిగణించాలి" అని రోహిత్ శర్మ బీసీసీఐకి చెప్పాడని ఓ క్రికెట్ ప్రతినిధి చెప్పారు.

**సునీల్ గవాస్కర్ కామెంట్స్ ఏమన్నారంటే?**

సునీల్ గావస్కర్ గతంలో విరాట్ కోహ్లీ, పంత్, బుమ్రాపై కూడా కామెంట్స్ చేశారు. రిషబ్ పంత్ అగ్రెసివ్ బ్యాటింగ్ స్టుపిడ్, ఫూల్ అంటూ విమర్శించారు. రోహిత్ శర్మ నేతృత్వంలో టీమిండియా ఓడి పోతున్న నేపథ్యంలో జస్ప్రీత్ బుమ్రాకు కెప్టెన్సీ ఇస్తే బాగుంటుందని పే ర్కొన్నారు. రోహిత్ శర్మకు పాప ఉంది. కాబట్టి అతడు భార్యతో విశ్రాంతి తీసుకోవడం మంచిది అని సెటైర్లు వేశారు. ఓసారి కోహ్లీపై కూడా విమర్శలు చేస్తే, ఆ సమయంలో అనుష్క శర్మ కౌంటర్ కూడా ఇచ్చారు.

# కోహ్లీ రంజీ మ్యాచ్ కన్ఫామ్.. ఇట్స్ అఫీషియల్



టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడుతున్నాడా? లేదా?.. గత కొద్ది రోజులుగా క్రికెట్ అభిమానులను తెగ ఊరిస్తోన్న విషయం. అయితే ఎట్టకేలకు విరాట్ రంజీ ఆడేందుకు సిద్ధమైపోయినట్లు స్పష్టత వచ్చింది. ఇప్పటికే ప్రాక్టీస్ ప్రారంభించిన అతడు.. కచ్చితంగా రైల్వేస్ తో జరిగే మ్యాచ్ లో దిగుతాడని క్లారిటీ అయింది.తాజాగా ఢిల్లీ క్రికెట్ సంఘం అధికారికంగా టీమ్ సభ్యుల పేర్లను ప్రకటించింది. ఆ జట్టులో కోహ్లీ కూడా ఉన్నాడు. ఈ జట్టుకు ఆయుష్ బదోని సారథిగా వ్యవహరిస్తున్నాడు. ఇప్పుడతడు ఢిల్లీ టీమ్ తో కలిసి ప్రాక్టీస్ కూడా చేసేందుకు సిద్ధమయ్యాడు. ఇప్పటికే కోహ్లీ.. టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ పర్యవేక్షణలో ముంబయిలోని అలీబాగ్‌లో ప్రాక్టీస్ చేసిన సంగతి తెలిసిందే. స్క్వేర్ ఆఫ్ ది వికెట్ షాట్లను బాదడంతో పాటు బ్యాక్‌ఫుట్‌పై ఆడడంపై ఫుల్ ఫోకస్ పెట్టాడు.' కోహ్లీతో కలిసి ఆడబోతుండడం, డ్రెస్సింగ్ రూమ్ షేర్ చేసుకోబోతుండటం.. ఢిల్లీ యంగ్ ప్లేయర్స్ కు ఓ మంచి అనుభవం అవుతుంది. మా జట్టులో విరాట్ కాకుండా నవ్‌దీప్ సైని ఒక్కడే టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాడు. ఇంకెవరూ కూడా నేషనల్ టీమ్ కు ఆడలేదు. ఇక వారు కోహ్లీ నుంచి నేర్చుకుంటారు. కోహ్లీ జట్టులోకి రావడం వల్ల భద్రతను భారీగా పెంచాం" అని ఢిల్లీ క్రికెట్ తెలిపింది.ఈనెల 30న రైల్వేస్‌తో జరగబోయే మ్యాచ్‌లో కోహ్లీ ఆడతాడు. చివరిగా అతడు 2012లో ఉత్తర్‌ప్రదేశ్‌పై రంజీ ఆడాడు.

# 'రాజాసాబ్' తర్వాత సూపర్‌స్టార్‌తో మాళవిక..!

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగులో మొదటి సారి నటిస్తున్న మాళవిక మోహనన్ మరో వైపు తమిళ్, మలయాళ సినిమాల్లోనూ వరుసగా నటిస్తోంది. ఇప్పటికే కోలీవుడ్‌లో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు రాజాసాబ్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు ఆమె అభిమానులు వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు పాన్



ఇండియా స్టార్ ప్రభాస్‌తో రాజాసాబ్ సినిమాలో నటిస్తున్న మాళవిక మరోవైపు మలయాళ సూపర్ స్టార్, సీనియర్ హీరో మోహన్‌లాల్ సినిమాలో నటించేందుకు కమిట్ అయ్యింది. మోహన్‌లాల్ హీరోగా సత్యన్ అంతికాడ్ దర్శకత్వంలో రూపొందబోతున్న 'హృదయపూర్వం' సినిమాలో మొదట ఐశ్వర్య లక్ష్మిని హీరోయిన్‌గా అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆమె సినిమా నుంచి తప్పుకోవడంతో ఆ స్థానంలో మాళవిక మోహన్‌ను ఎంపిక చేసినట్లుగా దర్శకుడు సత్యన్ ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా చెప్పుకొచ్చారు. అంతే కాకుండా సినిమాను ఫిబ్రవరి 10న ప్రారంభించబోతున్నామని, ఫిబ్రవరి 14 నుంచి మోహన్ లాల్ షూటింగ్‌లో జాయిన్ కానున్నట్లు ఆయన తెలియజేశారు.మోహన్‌లాల్, మాళవిక కాంబోలో రూపొందబోతున్న 'హృదయపూర్వం' అనే ఈ సినిమా పూణేలో జరిగే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందబోతుంది. ఈ సినిమాలో చింతా విష్టయ్య, సంగీత్ ప్రతాప్, సిద్దిక్, జనార్ధనన్‌లు నటించబోతున్నారు. పూణెలో సినిమా యొక్క కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నట్లు మేకర్స్ చెప్పుకొచ్చారు. మోహన్‌లాల్ వరుసగా సినిమాలు చేస్తున్నారు. అయితే ఆయన అభిమానులు మాత్రం ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ఎదురు చూస్తున్నారు. సత్యన్ 'హృదయపూర్వం' సినిమాను విభిన్నంగా రూపొందిస్తాడనే నమ్మకం అందరిలోనూ ఉంది. అందుకే సినిమా కోసం ఎదురు చూస్తున్నారు.'రాజాసాబ్' సినిమాకి సంబంధించి మాళవిక మోహనన్ పాత్ర షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. ప్రభాస్‌తో కలిసి ఒక పాటలో ఈమె నటించాల్సి ఉంది. ఆ తర్వాత సినిమా విడుదల సమయంలో ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు కావాల్సి ఉంది. రాజాసాబ్ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయిన కారణంగానే మోహన్‌లాల్ సినిమాలో మాళవిక మోహనన్ జాయిన్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. రాజాసాబ్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంటే ఇక మీదట ఈ అమ్మడికి మరిన్ని పాన్ ఇండియా సినిమాల్లో ఛాన్స్ రావడం ఖాయం. అయితే సీనియర్ హీరో మోహన్‌లాల్‌తో నటించడం వల్ల యంగ్ హీరోలు ఈమెతో నటించేందుకు ఆసక్తి చూపించరేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# వార్2 కోసం గొంతు ఇవ్వనున్న స్టార్ హీరోలు



ఈ ఏడాది రానున్న క్రేజీ సినిమాల్లో వార్2 ఒకటి. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలిసి నటిస్తున్న ఈ సినిమాపై భారీ హైప్ నెలకొంది. వీరిద్దరి కలయిక అంటే అటు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు, ఇటు హృతిక్ రోషన్ ఫ్యాన్స్ కు ఎన్నో అంచనాలు ఉంటాయి కాబట్టి వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని డైరెక్టర్ అయాన్ ముఖర్జీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు.యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా సినిమాకు సంబంధించి ఓ వార్త నెట్టింట ప్రస్తుతం తెగ వైరల్ అవుతుంది. వార్2లో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలను పరిచయం చేయడానికి స్టార్ హీరోలు గొంతు విప్పనున్నారట. తెలుగులో సూపర్ స్టార్ మహేష్ బాబు తన వాయిస్ ఓవర్ తో ఈ పాత్రలను పరిచయం చేయనున్నట్టు తెలుస్తోంది.ఇక హిందీలో ఆ పాత్రలను పరిచయం చేయడానికి స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ రంగంలోకి దిగుతున్నాడట. మూవీలో హీరోల క్యారెక్టర్ గురించి కొన్ని చోట్ల వాయిస్ ఓవర్ వస్తుందని, సినిమాలో ఆ వాయిస్ ఓవర్ ఎంతో కీలకమని తెలుస్తోంది. ఇప్పటికే వార్2 పై భారీ అంచనాలుండగా ఈ వార్తలు విన్నాక ఆ అంచనాలు తారాస్థాయికి చేరాయి.సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటికే చాలా సినిమాలకు తన వాయిస్ ఓవర్ ను ఇచ్చారు. జల్సా సినిమాలో హీరో పాత్రను పరిచయం చేసిన మహేష్ బాబు, రీసెంట్ గా ముఫాసా లయన్ కింగ్ సినిమాకు కూడా తన వాయిస్ ఓవర్ ను అందించారు. ముఫాసాకు కేవలం వాయిస్ ఓవర్ ఇచ్చినందుకే మహేష్ బాబు థియేటర్ల దగ్గర ఆయన ఫ్యాన్స్ ఫ్లెక్సీలను పెట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు వార్2కు వాయిస్ ఓవర్ ఇస్తే ఇక ఆయన ఫ్యాన్స్ హంగామా ఏ రేంజ్ లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అసలే ఎన్టీఆర్, మహేష్ మధ్య మంచి అనుబంధముంది.ఇక వార్2 విషయానికొస్తే ఈ సినిమాలో హృతిక్ రోషన్ పాత్రకు ధీటుగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందని తెలుస్తోంది. ఇండిపెండెన్స్ డే సందర్భంగా రిలీజ్ కానున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర నెగిటివ్ షేడ్స్ కలిగి ఉంటుందని ఇన్‌సైడ్ టాక్. అదే నిజమైతే వార్2లో ఎన్టీఆర్ నట విశ్వరూపం చూడొచ్చు. వార్2 షూటింగ్ పూర్తయ్యాక ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్(వర్కింగ్ టైటిల్) సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లనున్నాడు.

# పింక్ డ్రస్‌లో పిచ్చెక్కిస్తున్న బ్యూటీ..!

ఆరెక్స్ 100 బ్యూటీ పాయల్ రాజ్ పుత్ దాదాపు ఒక పది సినిమాలు చేస్తే వచ్చే క్రేజ్ ని మొదటి సినిమాతోనే తెచ్చుకుంది. ఆరెక్స్ 100 తో టాలీవుడ్ ఆడియన్స్ కు డ్రీం గర్ల్ గా మారిన పాయల్ ఆ నెక్స్ట్ సినిమాల సెలక్షన్స్ సరిగ్గా చేయకపోవడం వల్ల కెరీర్ లో కాస్త వెనకపడ్డది. ఆరెక్స్ 100 సినిమా చేయడంతో అలాంటి పాత్రలే వస్తున్నాయని ఆమధ్య ఒక ఇంటర్వ్యూలో కూడా చెప్పింది అమ్మడు. ఐతే వచ్చిన సినిమాల్లో ఏది తన కెరీర్ కు హెల్ప్ అవుతుంది అన్నది ఎంపిక చేయడంలో కాస్త తప్పులు తడకలుగా నడిచింది.అందుకే అమ్మడి చేతిలో పెద్దగా సినిమాలు ఉండట్లేదు. ఆరెక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతితోనే మంగళవారం అంటూ సినిమా చేసిన పాయల్ ఆ తర్వాత రక్షణ అనే సినిమా వచ్చినా లాభం లేకుండా పోయింది. తెలుగులో కెరీర్ మందగించింది కదా అని అమ్మడు కోలీవుడ్ వైపు వెళ్లింది. ప్రస్తుతం అమ్మడు అక్కడ గోల్ మాల్, ఏంజెల్ అనే సినిమాలు చేస్తుంది. తెలుగులో ఆది సాయి కుమార్ తో కిరాతక సినిమాలో కూడా ఛాన్స్ అందుకుంది.ఐతే కంటిన్యూగా సినిమాలు ఉండవేమో కానీ తన ఫాలోవర్స్ ని ఆకట్టుకునేందుకు కంటిన్యూగా పాయల్ తన ఫోటో షూట్స్ తో రచ్చ చేస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు పింక్ డ్రస్ లో థై షోతో పిచ్చెక్కించేలా చేస్తుంది. జిగేల్ జిగేల్ అనిపించే లైట్ పింక్ కలర్ డ్రెస్.. తన ఓర చూపుతోనే హృదయాలను కొల్లగొట్టేలా పాయల్ చేస్తున్న మ్యాజిక్ అంతా ఇంతా కాదు.అలా చూస్తూ ఉండిపోవాలనిపిచేలా అందం ఆమె సొంతం. అందుకే సినిమాలు ఉన్నా లేకపోయినా తన సోషల్ మీడియా క్రేజ్ తో ఎప్పుడు వార్తల్లో ఉంటుంది అమ్మడు. లేటెస్ట్ ఫోటో షూట్స్ కూడా ఇలా షేర్ చేసిందో లేదో అలా వైరల్ గా మారాయి. పాయల్ కెరీర్ లో మరో ఆరెక్స్ 100 సినిమా లాంటిది ఒకటి పడితే తిరిగి ఫాంలోకి రావాలని చూస్తుంది. సినిమాలతో పాటు ఫోటో షూట్స్ తో కూడా ఏమాత్రం తగ్గకుండా చేస్తూ వస్తుంది అమ్మడు. ఈ ఫోటో షూట్స్ చూసైనా సరే అందాల ముద్దుగుమ్మకి అవకాశాలు వచ్చేస్తాయని చెప్పొచ్చు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM